సూర్య
www.suryaa.com
రంగారెడ్డి - వికారాబాద్ మేడ్చల్
గురువారం 2 మే 2024
పేజీలు : 12

# ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

## జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి





వికారాబాద్ జిల్లా ప్రతినిధి,మేజర్‌న్యూస్ (మే 01): పోలింగ్ రోజు పార్లమెంట్ ఎన్నికలలో వినియోగించే ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి , పిఓ, ఏ పి ఓ , ఓపి ఓ లకు ఆదేశించారు. మిగతా 3లో

# నన్ను ఎంపీగా గెలిపిస్తే ఎల్లప్పుడూ మీకు అందుబాటులో ఉంటా

## చేవెళ్ల ఎంపీగా నాకు మరోసారి అవకాశం ఇవ్వండి : కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి రంజిత్ రెడ్డి





శంకరపల్లి మేజర్ న్యూస్(మే 1) తనను ఎంపీగా గెలిపిస్తే ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటారని కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఎంపీ అభ్యర్థి రంజిత్ రెడ్డి అన్నారు. బుధవారం రోజున శంకర్పల్లి మున్సిపల్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల ఇంచార్జ్ భీమ్ భరత్ తో కలిసి మండల మరియు మున్సిపల్ నాయకులు మరియు కార్యకర్తలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. అనంతరం మనీ గార్డెన్స్ లో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనను ఆశీర్వదించడానికి వచ్చిన ప్రతి నాయకుడికి మరియు కార్యకర్తకి రుణపడి ఉంటారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు అమలు చేయడానికి తాను కృూఎషి చేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక రాష్ట్ర అభివృూఎద్ధి పథంలో నడుస్తుందని అన్నారు. ప్రజలను గుర్తుపట్టని విశ్వేశ్వర్ రెడ్డి, ప్రజలను ఓట్లు ఎలా అడుగుతున్నారని ఎద్దేవా చేశారు. తాను గత ఐదు సంవత్సరాల నుండి ఎంపీగా ప్రజలకు ఎన్నో సేవలు చేశారని, తిరిగి మళ్లీ తనను ఎంపీగా ఆశీర్వదిస్తే తిరిగి ఎప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటారని అన్నారు. అంతకుముందు టిఆర్ఎస్ పార్టీ నుండి పెద్ద ఎత్తున నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడ్డ ప్రతి ఒక్కరికి గుర్తింపు ఉంటుందని రంజిత్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్యులు సత్యనారాయణ, పిసిసి కార్యదర్శి ఉదయ మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు జనార్దన్ రెడ్డి, మున్సిపల్ అధ్యక్షులు ప్రకాష్ గుప్తా, మున్సిపల్ చైర్పర్సన్ విజయలక్ష్మి ప్రవీణ్ కుమార్, వైస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి, సీనియర్ నాయకులు వెంకటరెడ్డి, ఎజాస్, రవీందర్ రెడ్డి, శ్రీనాథ్ గౌడ్, చంద్రమౌళి, అనంతరెడ్డి, నసిరుద్దీన్, శ్రీధర్, గోపాల్ రెడ్డి, అశోక్, శ్రీశైలం పాల్గొన్నారు.

# అసలు సుల్తాన్‌పల్లి కంచె భూమి ఎవరిది ?

- స్పష్టత ఇవ్వని శంషాబాద్ రెవెన్యూ అధికారులు
- 111జీఓకి విరుద్ధంగా జోరుగా జరుగుతున్న నిర్మాణాలు
- కోర్టు ఆర్డర్లంటూ హెచ్చరిక బోర్డులు ఏర్పాటు



శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 01) : గత యాభై ఏళ్లుగా ఎన్నో వివాదాలకు కేంద్ర బిందుగా మారిన శంషాబాద్ మండల పరిధిలోని సుల్తాన్‌పల్లి గ్రామ రెవెన్యూకి చెందిన 185.18 ఎకరాల కంచె భూములు ఎవరికి చెందివనే విషయంలో స్పష్టత రావడంలేదు. ఈ విషయంపై శంషాబాద్ మండల తహసీల్దార్‌ని బుధవారం ఫోన్ ద్వారా సమాచారం కోరితే... స్పష్టతలేని సమాధానం ఇస్తున్నారు. ఆ భూములు ఎవరిని అడిగితే ఆ సర్వే నెంబర్లు ఉంటె చెప్పమని తిరిగి ప్రశ్నిస్తు ఫోను పెట్టెయడం జరిగింది. వివాదాలకు కేంద్ర బిందువుగా మారిన ఎలాంటి వ్యవసాయం లేకుండా సుమారు యాభై ఏళ్లకు పైగా బీడుభూమిగా పడివున్న ఈ భూమిని ఇప్పుడు కొందరు పదుల సంఖ్యలో ట్రాక్టర్ల, జేసీబీలు, కాంక్రీట్ మిషన్లతో పెద్దెత్తున చదును చేస్తు... ఈ భూములోకి ఎవరూ రావద్దని తమదని హెచ్చరిక బోర్డులు ఏర్పటు చేశారు. 185.18 ఎకరాల ఈ భూమి ఇప్పుడు వెంచర్లుగా మారుతున్నది. 111 జీఓకి విరుద్దంగా పెద్ద ఎత్తున పనులు కొనసాగుతున్నాయి. మిగతా 2లో

# లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్





వికారాబాద్‌జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 01): లోక్ సభ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ అన్నారు. బుధవారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ ఇతర ఉన్నతాధికారులతో కలిసి బ్యాలెట్ పేపర్ ముద్రణ, హోం ఓటింగ్, ఓటర్ స్లిప్పుల పంపిణీ, తదితర అంశాలపై జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో జిల్లా నుంచి జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి , అదనపు కలెక్టర్ లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, ట్రిని కలెక్టర్ ఉమా హారతి , లతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్ మాట్లాడుతూ.. పార్లమెంట్ స్థానానికి పోటిలో ఉన్న అభ్యర్థుల సంఖ్య ఆధారంగా అవసరమైన అదనపు బ్యాలెట్ యూనిట్లు ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు. ఈవిఎం యంత్రాలపై బ్యాలెట్ పత్రాల కమీషనింగ్ కు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని, రిటర్నింగ్ అధికారి కార్యాలయం నుంచి అవసరమైన మేర పోస్టల్ బ్యాలెట్ పేపర్లు అసెంబ్లీ సెగ్మెంట్ వారీగా పంపిణీ చేయాలని సూచించారు. పారదర్శకంగా హోం ఓటింగ్ ప్రక్రియ పూర్తి చేసేందుకు అధికారులు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైన బృందాలను ఏర్పాటు చేయాలని, మే 3 నుంచి మే 6 వరకు మొదటి విడత, మే 8న రెండవ దశ హోం ఓటింగ్ పూర్తి చేయాలని, హోం ఓటింగ్ షెడ్యూల్ సమాచారం ముందస్తుగా సంబంధిత ఓటర్లకు అందించాలని, ఇంటి వద్ద ఓటు వేసే సమయంలో ఓటు గోప్యత కాపాడేలా చూడాలని, మొత్తం ప్రక్రియ వీడియోగ్రఫీ చేయాలని అన్నారు. ప్రతి ఓటర్ కు ఓటర్ సమాచార స్లిప్పు పంపిణీ జరిగే లా చర్యలు తీసుకోవాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలలో అవసరమైన మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని, వేసవి కాలంలో పోలింగ్ జరుగుతున్న నేపథ్యంలో ఓటర్ లైన్ల వద్ద నీడ కల్పించేలా ఏర్పాట్లు చేయాలని అన్నారు. పోలింగ్ కేంద్రాలకు వచ్చే ఓటర్లకు త్రాగునీరు అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ సి. నారాయణ్ రెడ్డి మాట్లాడుతూ, ఓటరు తుది జాబితా రూపొందించడం జరిగిందని, ఓటర్ సమాచార స్లిప్పులను ప్రతి ఓటర్ కు అందేలా బూత్ స్థాయి అధికారులతో పంపిణీ చేస్తున్నామని, హోమ్ ఓటింగ్, పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకునే వారి వివరాలు ఓటర్ జాబితాలో స్పష్టంగా మార్క్ చేశామని తెలిపారు . జిల్లాలో ఓటరు గుర్తింపు కార్డులు త్వరితగతిన పంపిణీ చేస్తామని అన్నారు. పోస్టల్ బ్యాలెట్ ఓటర్ల కోసం ప్రతి అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలో ఓటర్ ఫెసిలిటేషన్ కేంద్రంను ఏర్పాటు చేశామని, హోమ్ ఓటింగ్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించేందుకు అవసరమైన బృందాలను ఏర్పాటు చేశామని, మే 3 నుంచి హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రారంభిస్తామని అన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించేందుకు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేస్తున్నామని, క్రిటికల్, అర్బన్ పోలింగ్ కేంద్రాలలో వెబ్ కాస్టింగ్, సీసీ కేమేరాల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. 1950 టోల్ ఫ్రీ నెంబర్, సి విజల్ యాప్ ద్వారా వచ్చే ఫిర్యాదులను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామని అన్నారు. లోక్ సభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహిస్తామని తెలిపారు.వీడియో కాన్ఫరెన్సు లో జిల్లా పంచాయతి అధికారి జయసుధ , ఇ డి ఏం మహమ్మద్ , సంబంధిత దికరులు పాల్గొన్నారు.

# కందుకూరులో ఘనంగా మేడే ఉత్సవాలు





కందుకూరు, మేజర్‌న్యూస్(మే 01): ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని బుధవారం కందుకూరు మండల కేంద్రంతో పాటు, పలు గ్రామాలలో వివిధ పార్టీలు అనుబంధ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మేడే జెండాలు ఆవిష్కరించారు. సీఐటీయు బుట్టి బాల్‌రాజ్ ఆధ్వర్యంలో ఆటో ట్రాలీ యూనియన్ సభ్యులతో కలిసి కార్మిక జెండా ఎగరవేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ శ్రామికులు శక్తి ఫలమే దేశ ప్రగతి అని, శ్రామికులను గుర్తించడం మనందరి బాధ్యతని అన్నారు. జాతీ నిర్మాణంలో నాగరికత వికాసంలో కార్మికుల చెమట, రక్తం ఉన్నాయన్నారు. కార్యక్రమంలో సీపీఎం కార్యదర్శి శ్రీనివాస్,జంగయ్య గౌడ్, యాదయ్య, రాజు, మహేష్, అంజయ్య, శ్రీను,లక్ష్మీబాయి, మంగ,గీత, లక్ష్మమ్మ,సత్యం, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

★★ సీపీఎం ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలు: ప్రపంచ కార్మిక దినోత్సవం పురస్కరించుకుని కందుకూరు మండలంలోని నేదునూరు, మండల కేంద్రంలో పాషా నరహరి భవనంలో బుధవారం మేడే ఉత్సవాలను సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసంర్భంగా సీపీఎం మండల కార్యదర్శి బుడ్డీరపు శ్రీనివాస్ మాట్లాడుతూ... ప్రపంచ వ్యాప్తంగా జరుపుకునే పండుగ మేడే అని అనారు. అనేక మంది కార్మికుల రక్తార్పణతో 18 గ ంటల నుండి 8 గంటల పని దినాలు కల్పించారని అన్నారు. ప్రస్తుత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మికుల చట్టాలు, హక్కులను కాలరాస్తు కార్మిక వ్యతిరేక ప్రభుత్వాలుగా మారుతున్నాయని విమర్శించారు. గతంలో 56 రకాల చట్టాలు ఉండగా వాటిని రద్దు చేస్తూ 4 లేబర్ కోడ్‌లుగా మార్చి కనీసం కార్మికులు పోరాడే హక్కు, సమ్మె చేసే హక్కు లేకుండా మోడి ప్రభుత్వం చేసిందన్నారు. వ్యయసాయ కూలీలకు 2 వందల రోజులు పనికల్పించి రోజుకూలి 600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్మికులు సంఘటితంగా పోరాడితేనే తమ బతుకులు మారుతాయని, కార్మికులు, ప్రజల కొరకు నిరంతరం పోరాడు కమ్యూనిష్టులను బలపరచాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో సీపీఎం మండల కమిటీ సభ్యులు అంకగళ్ళ కుమార్, నాయకులు ఆర్.చంద్,, బాల్‌రాజ్, శేఖర్, సతయ్య, మిద్దె యాదయ్య, వి.శ్రీరాములు, యాదయ్య, రాములు శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు గంగుల ప్రభాకర్‌రెడ్డి, అఫ్జల్‌బేగ్, బి.సురేష్, అంబేద్కర్ సంఘం మాజీ అధ్యక్షుడు ఎం.వెంకటేష్, దయాకర్, కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

★★ ఎంఆర్‌పీఎస్ జిల్లా అధికార ప్రతినిధి బండారి కరుణాకర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మేడే కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...కార్మికుల కుటుంబాలకు తెల్ల రేషన్ కార్డు లేక లేబర్ కార్డు రావడం లేదని తెలిపారు. శ్రమించే కార్మికులను దృష్టిలో ఉంచుకుని రేషన్ కార్డులు మంజూరు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బీఎన్.రమేష్, ఎం.జగదీష్, పరం జ్యోతి, ప్రతాప్, అనిల్, కిరణ్, మనోజ్, రవి, కె.నరేష్, జాన్ జావన్ రావు, మోష్, ప్రసాద్, రత్నం, ప్రసన్న, లాజర్, తదితరులు పాల్గొన్నారు.

# అసలు సుల్తాన్‌పల్లి కంచె భూమి ఎవరిది ?





**మొదటిపేజీ తరువాయి...** ఈ పనులను ఆపడానికి రెవెన్యూ అధికారులు, పంచాయతీ రాజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. రెవెన్యూ అధికారులు ఈ భూలు ఎవరివనే విషయం స్పష్టత ఇవ్వడంలేదు. ఇప్పటికైనా ఈ భూములు ఎవరివో స్పష్టత ఇవ్వాలి ఎంతో విలువైన విలువైన భూములు ప్రవేటువా...లేక ప్రభూత్వంకి సంబందించినవా ? అని అధికారులు సుల్తాన్పల్లి గ్రామ ప్రజలకు తెలుపాలని అక్రమంగా జరుగుతున్న పనులను అధికారులు వెంటనే ఆపాలని సుల్తాన్పల్లి ప్రజలు కోరుతున్నారు.

# కేంద్రంలో మూడోసారి బిజెపి ప్రభుత్వం అధికారంలోకి రావడం ఖాయం

### కేంద్ర సమాచార ప్రసార శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ మంత్రి మురుగన్‌జీ సత్కరించిన బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 01): సాహసోపేత నిర్ణయాలు, అన్నివర్గాల ప్రజల అభ్యున్నతికి ప్రాధాన్యతనిస్తూ కేంద్రంలోని నరేంద్రమోది నేతృత్వంలోని బిజెపి ప్రభుత్వం ప్రజారంజక పాలన సాగిస్తున్నట్లు భారతీయ జనతాపార్టీ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల వెంకటేష్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో తెలంగాణతో పాటు ఇతర రాష్ట్రాల్లో అత్యధిక స్థానాలను బిజెపి అభ్యర్థులు కైవసం చేసుకొని కేంద్రంలో ముచ్చటగా మూడుసారి బిజెపి ప్రభుత్వం అధికారం చేపట్టడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఈమేరకు బుధవారం ఆమనగల్లు పట్టణానికి విచ్చేసిన కేంద్ర సమాచార ప్రసార శాఖ, మత్స్యశాఖ, పశుసంవర్ధకశాఖ మంత్రి మురుగన్‌జీని బిజెపి రాష్ట్ర నేత తల్లోజు ఆచారి, బిజెపి, బిజెపి మోర్చాల నాయకులతో కలిసి సత్కరించినట్లు కాసుల వివరించారు. ఈ సందర్భంగా ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాల్లో బిజెపి అభ్యర్థులు పోతుగంటి భరత్‌ప్రసాద్, డి.కె అరుణలకు ప్రజలంతా భారీ మెజార్టీనిచ్చి గెలిపించనున్నట్లు పార్టీ శ్రేణులంతా కేంద్రమంత్రికి వివరించినట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శులు దండు శ్రీనివాస్‌గౌడ్, గోరటి నర్సింహ్మ, ఆమనగల్లు మున్సిపాలిటి కౌన్సిలర్ చెక్కల లక్ష్మణ్, బిజెపి మాడ్గుల మండల అధ్యక్షులు నల్లగాసుల పెద్దయ్యయాదవ్, బిజెవైఎం రాష్ట్ర నాయకులు రాంకిషన్ తదితరులు ఉన్నట్లు కాసుల వెంకటేష్ వివరించారు.

## బీజేపీ మండల మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా ఫరీద్ ఖాద్రి



మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 1): మహేశ్వరం మండల బీజేపీ మైనార్టీ మోర్చా అధ్యక్షుడిగా మహేశ్వరం గ్రామానికి చెందిన సయ్యద్ ఫరీద్ ఖాద్రిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నది. బుధవారం మండల కేంద్రంలో నియమాక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫరీద్ ఖాద్రి మాట్లాడుతూ.. నాపై నమ్మకంతో ఇచ్చిన పదవి న్యాయం చేస్తానని, ఈ పదవితో నాకు మరింత బాధ్యత పెరిగిందని అన్నారు. నాకు సహకరించిన ప్రతి ఒక్కరికి పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు మాధవాచారీ, రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి ,మహేశ్వరం ఎంపీటీసీ పోతర్ల సుదర్శన్ యాదవ్,జిల్లా కార్యదర్శి అయిళ్ల యాదయ్యగౌడ్, గోల్లూరి శ్రీశైలం, ఆకుల నరేష్,బీజేవైఎం నాయకులు పోతురాజు చింటు తదితరులు పాల్గొన్నారు.

## పది పరీక్షలో జల్ పల్లి నారాయణ విద్యార్థుల ప్రతిభ



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):మంగళవారం విడుదలైన పది ఫలితాల్లో జల్ పల్లి నారాయణ విద్యార్థులు ప్రతిభ చాటారు. జల్ పల్లి మున్సిపాలిటీ,శ్రీరామ కాలనీ నారాయణ పాఠశాల నుండి మొత్తం 24 మంది విద్యార్థులు పదో తరగతి పరీక్షలు రాయగ, 24 మంది విద్యార్థులు ఉత్తీర్ణులయ్యారని పాఠశాల యాజమాన్యం తెలియజేసింది. అందులో మొదటి స్థానంలో సహర్ష్ కుమార్ 10/10 జిపిఎ సాధించగా,టి.వరుణ్ 9.8 సిజిపిఎ,కీర్తి పాండే 9.7 సిజిపిఎ, కార్తికేయ సాగర్ 9.3సిజిపిఎ,రామ్ చరణ్ 9.3సిజిపిఎ,ఉపేందర్ గుప్తా 9.0సిజిపిఎ సాధించి జల్ పల్లి మున్సిపాలిటీలో రికార్డు సృష్టించారు. దీంతో పాఠశాల యాజమాన్యం బుధవారం స్వీట్స్ పంచుకొని టపాసులు పేల్చి ఉత్సవాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ జి ఎం గోపాల్ రెడ్డి,ఏజెఎం రవీంద్రబాబు,సిఓ మనోహర్, ఆర్అండ్ డి శివ రాజని, ప్రిన్సిపల్ ఎస్ రవికుమార్,ఏడి రజిత ఉపాధ్యాయుల బృందాన్ని,విద్యార్థులను అభినందించారు. ఇలాగే ప్రతి ఏటా విలువలతో కూడిన విద్యను అందించడంతోపాటు, మేలైన ఫలితాలను సాధిస్తూ తమకు తామే సాటిగా నిలబడుతామని చెప్పారు.

## తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీలను ఓడించాలి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( ఏప్రిల్ 28): తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్, బీజేపీ పార్టీలకు ఓడించాలని కందుకూరు మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు మన్నే జయేందర్ ముదిరాజ్, మార్కెట్ కమిటీ చైర్మన్ సురసాని సురేందర్‌రెడ్డిలు అన్నారు. చేవేళ్ల పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గెలుపే లక్ష్యంగా బుధవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, బేగరికంచ, ఆకులమైలారం గ్రామాలలో పీఏసీఎస్ చైర్మన్ దేవరశెట్టి చంద్రశేఖర్, నియోజకవర్గం ఉపాధ్యక్షుడు జి.లక్ష్మీనర్సింహరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ మేఘనాథ్‌రెడ్డి, నాయకులతో కలిసి గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీలు గారడీగా మారాయని, కాంగ్రెస్, బీజేపీ పార్టీలో ప్రజా పరిపాలనలో విఫలమయ్యారని అన్నారు. కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణకు న్యాయం జరగుతుందని, పార్లమెంట్ ఎన్నికల్లో కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లును కోరారు. ప్రచారంలో ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, రాములు, మాజీ సర్పంచ్‌లు జ్యోతిచంద్రశేఖర్,జంగయ్య, సరళమ్మపాండు, నందీశ్వర్, శ్రీహరిశ్రీలత, నాయకులు ఆనంద్ పాండు, ప్రకాష్ రెడ్డి, బర్కం వెంకటేష్, తాళ్ళ కార్తిక్, కొండల్ రెడ్డి, ఆనేగౌని దామోదర్ గౌడ్, బొక్క దీక్షిత్‌రెడ్డి, సామయ్య రామకృష్ణ, జైపాల్, హనుమంత్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కులను కాలరాస్తున్న బీజేపీ : నీరటి మల్లేష్





శంషాబాద్, మేజర్‌న్యూస్ (మే 01): మే డే సందర్భంగా శంషాబాద్ మండలం, శంషాబాద్ మున్సిపల్ ఆఫీసు, తొండుపల్లి, గొల్లపల్లి, నర్కూడ, పాల్మాకుల్ తదితర ప్రాంతాల్లో సీఐటీయు జండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సీఐటీయు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ మాట్లాడుతు... కార్మికులు తమ మక్కుల కోసం పోరాడి సాదించుకున్న చట్టాలాను అమలు చేయాన్నారు. కానీ కేంద్రంలో బీజేపీ ప్రభూత్వం కార్మికుల మీద కక్షకట్టి కార్మికుల హక్కులను కాలరాస్తుదన్నారు. కార్మికులకు అనుకూలంగా వున్న 44 చట్టాలను నాలుగు గోడులుగా మార్చి కార్మికులకు హక్కు లేకుండ చేస్తుందన్నారు. ప్రభూత్వ సంస్థలను అమ్మి పెట్టుబడి దారులను ప్రోత్సమిస్తుందన్నారు. ఉధ్యోగభద్రత లేకుండ కార్మికులను మోసం చేస్తున్నాయన్నారు. ప్రభూత్వాలు కిర్మకులను ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు నాయకులు వివిద అనుభంధ కార్మిక సంఘాల నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.

# ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిది,మేజర్న్యూస్ (మే 01): వికారాబాద్ జిల్లాకు అదనంగా కేటాయించిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ల (ఈవీఎంల) ఫస్ట్ లెవెల్ చెకింగ్ కొనసాగుతున్న ప్రక్రియను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి. బుధవారం జిల్లా లో తహసీల్దార్ కార్యాలయం లో జరుగుతున్నఎలక్ట్రానిక్ యంత్రాలకు మొదటి లెవల్ చెకింగ్ ను ఈ సందర్భంగా ట్రైని కలెక్టర్ ఉమా హారతి లతో కలిసి పరిశీలించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కు అదనంగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్‌లు బ్యాలెట్ యూనిట్స్ 2000 వచ్చాయని , వాటికీ మొదటి లెవల్ చెకింగ్ చేయడం జరుగుతుందని, రెండు రోజుల్లో ఈవీఎంల తనిఖీ పూర్తి చేయడం జరుగుతుందని అన్నారు. ఈసీఐఎల్ ఇంజనీర్ల 15 మంది బృందం ఆధ్వర్యంలో ఫస్ట్ లెవెల్ చెకింగ్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఎఫ్ ఎల్ సి ముగిసిన వెంటనే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పనితీరును ప్రయోగాత్మకంగా పరిశీలించేందుకు వీలుగా ర్యాండం పద్ధతిన మాక్ పోల్ నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు.

పూర్తి పారదర్శకంగా వ్యవహరిస్తూ, నిబంధనలు తూ.చ తప్పకుండ పాటించాలని, ఓటింగ్ యంత్రాల విషయంలో అన్ని జాగ్రతలు తీసుకోవాలని అన్నారు. కలెక్టర్ తో పాటు జడ్‌పిసిఇఓ సుదీర్, ఎన్నికల సూపరింటెండెంట్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి

*మొదటిపేజీ తరువాయి...*

బుధవారము ఉదయం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పిఓ, ఏపిఓ, ఓపిఓలకు ఏర్పాటుచేసిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ శిక్షణా కార్యక్రమాల్లో శిక్షణ పొందిన పి.ఓ , ఏ.పి.ఓ లు పోలింగ్ బూత్ లలో సమర్థవంతంగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించారు. పోలింగ్ జరిగే సమయంలో పోలింగ్ కేంద్రాలలో పాటించాల్సిన నిబంధనలు, కంట్రోల్ యూనిట్, వివిప్యాట్ లను సీల్ చేయడం, ఈ.వి.యం.లు,వివి ప్యాట్ ల ఉపయోగం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ,మాక్ పోల్ నిర్వహణ, ఈవిఎం యంత్రాల పని తీరు, తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని కలెక్టర్ సూచించారు. ఎన్నికల నిర్వహణలో పిఓ,ఏపిఓ, ఓపిఓల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. భారత ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు పోలింగ్ రోజు, పోలింగ్ ముందు రోజు ఎన్నికల ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని అన్నారు. ఎలాంటి సందేహాలు ఉన్నా, శిక్షణ తరగతుల్లో మాస్టర్ ట్రైనర్లచే నివృత్తి చేసుకోవాలని హితవు పలికారు. శిక్షణ తరగతులను అర్థం చేసుకుని ఎన్నికల విధులకు సంబంధించిన అన్ని అంశాలపై పరిపూర్ణమైన అవగాహనను ఏర్పర్చుకోవాలని, ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, నిబంధనల గురించి స్పష్టంగా తెలుసుకోవాలని సూచించారు. పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంల వినియోగం పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈవీఎంల కనెక్ట్ నుండి వాటిని వాడే విధానం పై పూర్తి జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పోలింగ్ నాడు ఉదయం 5.30 గంటలకు మాక్ పోల్ నిర్వహించి క్లోజ్ రిజల్ట్ క్లియర్ బటన్ (సి ఆర్ సి) అయ్యేదాకా పరిశీలించి తదుపరి పోలింగ్ మొదలు పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరు ఫారం 12 పిలప్ చేసి ఇవ్వాలన్నారు. మొత్తం 250 మంది ఉద్యోగులకు గాను 231 మంది శిక్షణ తరగతులకు హాజరయ్యారని, 19 మంది ఉద్యోగులు శిక్షణ తరగతులకు గైరహజరు అయ్యారని, వారికీ మెమో లు అందజేయాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. ఈవీఎం యంత్రాల నిర్వహణ,మాక్ పోల్ నిర్వహణ , పిఓ డైరీ,7ఏ, 7సి, బుక్ లెట్ సరిగా నింపి ఎన్నికలను విజయవంతం చేయాలని అన్నారుఈ కార్యక్రమంలో ట్రిని కలెక్టర్ ఉమా హారతి , పిఓ, ఏపీఓ, ఒపిఓ లు మాస్టర్ ట్రైనర్స్ తదితరులు పాల్గొన్నారు.

## వడదెబ్బతో ఉపాధ్యాయులు మృతి

- ఎన్నికల శిక్షణకు హాజరై.. తిరిగి ఇంటికి వెళుతుండగా విషాదం
- వడదెబ్బ కారణంగా టీచర్ మరణంతో తాండూరులో కలకలం
- శోక సంద్రంలో కుటుంబ సభ్యులు



తాండూరు, మేజర్ న్యూస్ (మే01):వడదెబ్బ తగిలి ఉపాధ్యాయురాలు మృతి చెందిన ఘటన తాండూరులో చోటుచేసుకుంది. వడదెబ్బ కారణంగా టీచర్ మరణించడంతో తాండూరులో కలకలం రేపింది.వివరాల్లోకి వెళితే.. బషీరాబాద్ మండలంలోని ఓ తాండాలో రాణి అనే ఉపాధ్యాయురాలుగా పనిచేస్తుంది. పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా బుధవారం తాండూరు పట్టణం ప్రభుత్వ నెంబర్ 1 పాఠశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులకు ఆమె హాజరయ్యింది. కార్యక్రమం అనంతరం తిరిగి ఇంటికి వెళ్లే క్రమంలో ఆర్టీసీ బస్టాండ్ వద్దకు రాగానే ఆమెకు వాంతులు చేసుకుని అక్కడిక్కడే కుప్పకూలిపడి పోయింది. గమనించిన స్థానికులు హుటాహుటిన జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిశీలించిన వైద్యులు ఆమె అప్పటికే మృతి చెందినట్లు నిర్ధారించారు. వడ దెబ్బ లక్షణాలతో మృతి చెందినట్లు తెలుస్తోంది. వడ దెబ్బకు మహిళ టీచర్ బలి కావడం విషాదంతో పాటు కలకలం రేపింది. కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని బోరున విలపించారు.



## ఈ నెల 6న ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిలు రాక

- సభ సక్సెస్‌కు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి ప్రత్యేక దృష్టి
- లక్ష మందిని తేవడానికి దృష్టి



తాండూరు మేజర్ న్యూస్ (మే 1): వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి ఈ నెల 6న తేదీ న ఆదివారం నాడు కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయి నాయకురాలు ప్రియాంక గాంధీ రానున్నారు. ప్రియాంక గాంధీతో పాటు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, స్పీకర్ ప్రసాద్ కుమార్ మరికొందరు రాష్ట్ర జిల్లా స్థాయి నేతలు రానున్నారు ప్రియాంక గాంధీ రాక తేదీని పార్టీ నేతలు ఖరారు చేశారు. తాండూరు పట్టణ సమీపంలోని విలియమున్ పాటశాల గ్రౌండ్ లో సాయంత్రం పూట ఈ సభను ఏర్పాటు చేశారు ఈ సభకు తాండూరు సెగ్మెంట్ నుండి యాభైవేల మందినీ వికారాబాద్, పరిగి, కొడంగల్ ప్రాంతాల నుండి మరో యాభై వేల మంది నీ తరలించాలని కాంగ్రెస్ పార్టీ పెద్దలు ఒక నిర్ణయానికి వచ్చారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో జరుగుతున్న ఎన్నికల ప్రచార సభను సక్సెస్ చేయడానికి అన్నీ ఏర్పాట్లు, చర్యలు తీసుకుంటామని తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి బుదవారం నాడు సూర్యప్రతినిధితో తెలిపారు.

## కార్మికులకు పసందైన విందు పెట్టిన శిరీష

- వెయ్యి మందికి పైగా అన్నదానం పెట్టిన సింగిరెడ్డి శిరీష
- కార్మికుల చెమట చుక్కతో తడవనిదే గృహనిర్మాణం జరగదు : సింగిరెడ్డి శిరీష



మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 1) :భవన నిర్మాణ రంగ కార్మికుల చెమట చుక్క నేలరాలనిదే గృహనిర్మాణం సాధ్యం కాదని, వారి శ్రమను గౌరవిస్తూ నా వంతుగా కార్మికుల దినోత్సవం సందర్భంగా ఒక పూట మంచి భోజనం పెట్టి వారికి కృతజ్ఞతలు తెలుపుకున్నానని సింగిరెడ్డి శిరీష తెలిపారు. కార్మిక దినోత్సవం గౌడవల్లి గ్రామానికి చెందిన సింగిరెడ్డి శిరీష వివిధ భవన నిర్మాణ కార్మికులకు పసందైన మాంసాహార విందు భోజనం ఏర్పాటు చేసి స్వయంగా వడ్డించారు. గ్రామ శివారులో పనిచేస్తున్న సుమారు వెయ్యి మందికి పైగా కార్మికులకు బుధవారం మధ్యాహ్నం సాకేట్ ప్రణామం ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఈ విందు కార్యక్రమంలో పాల్గొని భోజనాలు చేశారు. శ్రమ జీవులందరూ కుల , మతాలకు అతీతంగా ఈ విందులో పాల్గొన్నందుకు ఆమె ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పెరుగుతున్న ధరలతో అల్లాడుతున్న కార్మికులకు ఉదారంగా ఒక పూట విందు భోజనం అందించిన శిరీషను జన విజ్ఞాన వేదిక స్థానిక నాయకుడు వల్లూరి వరప్రసాదరావు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు చంద్రశేఖర్, భక్తవత్సల రావు, సురేఖ, శ్రీరామ్మూర్తి నాయుడు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# సోషల్ మీడియాలో పార్టీల గ్రూపుల గోల..!!

- వాట్సాప్ గ్రూప్లలో పార్టీల ప్రచారాల లొల్లి
- చూడలేక చదవలేక తిప్పలు
- కోడి కూయకముందే వేల మెసేజ్లు

మేడ్చల్, మేజర్ న్యూస్ (మే 1) :పార్లమెంట్ ఎన్నికల ప్రచారం జోరందుకుంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఊరూరా ప్రచార రథాలతో ర్యాలీలు, సమావేశాలు నిర్వహిస్తున్నప్పటికీ ప్రచార గడువు తక్కువగా ఉండడంతో ఓటర్లందరినీ కలిసి ఓట్లు అడగడం అసాధ్యం. అందుకే సామాజిక మాధ్యమాల ద్వార ఓటర్లకు దగ్గరయ్యేందుకు ప్రయత్నం చేస్తున్నారు. ఇప్పటికే పట్టణాలు, గ్రామాల్లో వాట్సాప్ గ్రూపులను తయారు చేసుకొని సోషల్ మీడియా ద్వారా ప్రచార చిత్రాలు, లఘు వీడియోలు తీసి ఎప్పటికప్పుడు విస్తృత ప్రచారం చేస్తూ ఓటర్లకు చేరువయ్యే ప్రయత్నాలు చేస్తున్నారు. బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు జిల్లా, మండల స్థాయిలో ప్రత్యేకంగా సోషల్ మీడియా సైన్యం పని చేస్తుండగా ఆయా పార్టీల అభ్యర్థులు వ్యక్తిగతంగా సోషల్ మీడియా బృందాలను రంగంలోకి దించారు. సొంత పార్టీ హామీలు, ప్రత్యర్థుల ఆరోపణలు తిప్పకొట్టేలా నిత్యం చేపడుతున్న ప్రచారపర్వానికి సంబంధించిన చిత్రాలు వీడియోలు రూపొందించేందుకు ప్రత్యేకంగా యూట్యూబ్ చానెళ్ల నిర్వాహకులతో ఒప్పందం కుదుర్చుకొని సోషల్ మీడియా ప్రచార వ్యూహకర్తలకు నగదు చెల్లిస్తున్నారు.

**చూడలేక, చదవలేక ఓటర్లకు తిప్పలు :**

ఇదంతా బాగానే ఉన్నా ఎన్నికల వేళ సాంకేతిక పరిజ్ఞానం మితిమీరిపోతోంది. ముఖ్యంగా వాట్సాప్ గ్రూపులు ఏర్పాటు చేసి చేస్తున్న ప్రచారం సగటు ఓటర్లను ఇబ్బంది పెడుతోంది. ఫొటోలు, వీడియోలు, సమావేశ సమాచారాన్ని పదుల సంఖ్యలో ఒకేసారి గ్రూపులో పోస్టు చేస్తుండడం ఓటర్లకు విసుగు తెప్పిస్తోంది. గ్రామం, మండలం, నియోజకవర్గ స్థాయిలో ప్రధాన పార్టీల నాయకులు వారికి తెలిసిన నెంబర్లతో గ్రూపులు ఏర్పాటు చేశారు. తమ గ్రూపులో ఎక్కువ మంది ఉన్నారని చెప్పుకోవడానికి వారి వద్ద ఉన్న నెంబర్లన్ని కలుపుతున్నారు. ఏదైనా పార్టీకి చెందిన వాట్సాప్ గ్రూపులో ఓ వ్యక్తిని యాడ్ చేస్తే ఇష్టం ఉన్నా లేకున్నా మొహమాటంతో పోస్టులను చూడలేక, చదవలేక సతమతమవుతున్నారు. చేసేది లేక పొరపాటున ఎగ్జిట్ అయితే పార్టీ మనిషి కాదని భావించే అవకాశం ఉందని గమ్మున ఉంటున్నారు. ఒకే గ్రూపులోనే పార్టీకి అనుకూలంగా, వ్యతిరేకంగా పోస్టులు పెడుతుండడంతో సామాన్య ఓటర్లు అయోమయానికి గురవుతున్నారు.



పార్టీల ప్రచారచిత్రాలు, వీడియోలతో సెల్ఫోన్లలో నెట్ డాటా తొందరగా అయిపోతోందని, మళ్లీ డాటా రీచార్జ్కి డబ్బులు ఖర్చవుతున్నాయని పలువురు వాపోతున్నారు. ఏదీ ఏమైనా ఈ ఎన్నికల సీజన్లో వాట్సాప్, ఫేస్బుక్, యూట్యూబ్ ఛానల్ ప్రచార లొల్లితో ఓటర్లకు తిప్పలు తప్పడం లేదు.

# కాంగ్రెస్ గూటికి చేరిన శేరి పెంటారెడ్డి

## -రంజిత్‌రెడ్డి గెలుపుకు కృషి చేయాలని పెంటారెడ్డికి సీఎం సూచన



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 01) : చేవెళ్ల మండలంలో బీఆర్ఎస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. బీఆర్ఎస్ సీనియర్ నాయకులు, కందవాడ మాజీ ఎంపీటీసీ శేరి పెంటారెడ్డి కారు దిగి హస్తం గుటికి చేరారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌పార్టీలో చేరారు. పెంటారెడ్డికి ముఖ్యమంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని గెలిపించే బాధ్యత తీసుకోవాలని పెంటారెడ్డికి ముఖ్యమంత్రి సూచించారు. దేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడుతుందని, రాహుల్‌గాంధీ ప్రధాని అవుతారన్నారు. పార్టీలో చేరిన వారికి తగిన గుర్తింపు ఉంటుందన్నారు. ఈసందర్భంగా శేరి పెంటారెడ్డి మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీతోనే పేదలకు మేలు జరుగుతుందని, ఆరు గ్యారంటీలు పేదలకు అందించేందుకు కృషి చేస్తానని తెలిపారు. రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా పనిచేస్తానన్నారు. ఈకార్యక్రమంలో చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్, పొల్యూషన్ బోర్డు మెంబర్ చింపుల సత్యానారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మోడీ మార్చే కుట్ర

- రాజ్యాంగం హక్కులను భంగం చేస్తే ఊరుకోం
- ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్ శక్తులకు దారాదత్తం
- మేడే ఒక చారిత్రాత్మక చైతన్య దినం
- కార్మికుల చమట కష్టం... బంగారం కన్నా విలువైంది
- సిపిఎం మండల కమిటీ సభ్యులు పిరాటి వెంకటయ్య







యాచారం మేజర్ న్యూస్( మే 01): డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మార్చే కుట్ర జరుగుతుందని.. దాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత భారత ప్రజలందరిదని సిపిఎం మండల కమిటీ సభ్యులు పి వెంకటయ్య అన్నారు. బుధవారం అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న కార్మిక వర్గం మే డేను ఒక పండుగలాగా జరువుకుంటారు. కార్మిక రాజ్యం వచ్చినప్పుడే కార్మికులకు పూర్తి హక్కులను రక్షించుకోగలుగుతారని. పటిష్టంగా అమలు జరుగుతుందన్నారు. ప్రస్తుతం ఇప్పటికి నరేంద్ర మోడీ కార్మికుల కు ద్రోహం చేసే విధంగా కార్మిక చట్టాలని యజమానులకు అనుకూలంగా మార్చేయడం ఆయన మండిపడ్డారు. దేశంలో ఉండే ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ. ఆదాని. జిందాల్ లాంటి కార్పొరేట్ సంస్థలకు కట్టబెట్టడం ఆయన తప్పు పట్టారు.రాజ్యాంగ హక్కులను భంగం కలిగిస్తే సిఐటియు ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. మే 13న పార్లమెంట్ ఎన్నికల్లో కార్మిక వర్గం నాయకులను గెలిపించుకోవాలని ఆయన పిలువునిచ్చారు. మే డే స్ఫూర్తితో ప్రజలందరూ చైతన్యం చేసి దేశంలో బిజెపి అభ్యర్థులను ఓడించాలని ఆయన పిలువునిచ్చారు. ప్రజా ఉద్యమాల నాయకుడు భువనగిరి సిపిఎం పార్టీ అభ్యర్థి జాంగిర్ కు ఓటు వేసి గెలిపించాలని పిలువునిచ్చారు. యాచారం మండలంలో వాడవాడలా మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ... చింతపట్ల లో సిఐటియు ఆధ్వర్యంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. అనంతరం పి వెంకటయ్య సిఐటి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ సత్యం. అర్చన నరసింహ. అచ్చన్న రమేష్. మెత్కుపల్లి రమేష్. మస్తు గణేష్. తదితరులు పాల్గొన్నారు. కొత్త పల్లి లో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలే శివ. కంబాలపల్లి జంగయ్య. జగన్ తదితరులు పాల్గొన్నారు. మాల్ లో గిరి యాదయ్య ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీల సమక్షంలో మేడే ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. నల్లవెల్లి లో శాఖ కార్యదర్శి ఊ డతల జంగయ్య ఆధ్వర్యంలో మేడే ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మె ఐలయ్య. కనమోని సత్తయ్య. బొల్గా శ్రీశైలం. పాలకుర్ల జంగయ్య. గారెల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిక



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 01) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొత్త ప్రభాకర్ గౌడ్ ఆధ్వర్యంలో బండరావిరాల గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ బంగారి ఎల్లమ్మ-సర్వయ్య వారి అనుచరులు సుమారు 50 మంది ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి సమక్షంలో బుధవారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే పలువురి మెడలో కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. చేరిన వారిలో మాజీ సర్పంచ్ బంగారి ఎల్లమ్మ-సర్వయ్యతో పాటు వారి అనుచరులు బంగారి మైసయ్య, బంగారి బాలకృష్ణ, యమ్ముల బసవయ్య తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో విసుగు చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి రావటం జరుగుతుందన్నారు. ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన ఆరు గ్యారంటీలను ఆగస్టు 15 లోపు అమలు చేసేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృతనిశ్చయంతో ఉన్నారన్నారు. ఎవరు ఎన్ని చెప్పిన ఆరు గ్యారంటీలను అమలు చేసి ప్రజల మన్ననలు పొందుతామన్నారు. పదేళ్లలో బీఆర్ఎస్ పాలనలో కుంటిపడిన అభివృద్ధిని ఎన్నికల తరువాత పరుగులు పెట్టించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్దంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కవాడి శ్రీనివాస్ రెడ్డి, వార్డు సభ్యులు కొత్త అరుణ్ కుమార్ గౌడ్, ఒరుగంటి హేమాశివరామకృష్ణా, నాయకులు కాటమోని సంతోషరాజేష్ ముదిరాజ్, బంగారి శివశంకర్, కుర్రి మనోహర్, బలరాం, గ్రామ శాఖ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కుర్రి దేవరాజ్, చింతల రాజేశ్వర్ రెడ్డి, కళ్లెం ధర్మరెడ్డి, ఒరుగంటి శంకరయ్య గౌడ్, చింతకింది మనోహర్ యాదవ్, పావురాల ఐలయ్య యాదవ్, మదాపురం మల్లేశా, కందికంటి బాల్‌రాజ్, బంగారి మధు, కందికంటి మైసయ్య, బంగారి నర్సింగ్ రావు తదితరులు పాల్గొన్నారు.

## చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలి : ఎమ్మెల్యే కాలే యాదయ్య



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 1) చేవెళ్ల బీఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ను భారీ మెజార్టీతో గెలిపించాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య పిలువునిచ్చారు. మహాలింగావురం గ్రామంలో బీ ఆర్ఎస్ పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ కు మద్దతుగా పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి కరపత్రం అందించి ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. అంతకుముందు మహాలింగావురం గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు .మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ నేతృాఎత్వంలో పేదల అభివృాఎద్ధి సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 100 రోజులు దాటినప్పటికీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రైతులకు వ్యవసాయ సీజన్ ప్రారంభమైనప్పటికీ రైతు భరోసా డబ్బులు ఎప్పుడు ఇస్తారనే విషయం ప్రభుత్వానికే తెలియకుండా పోయిందని అన్నారు. పింఛన్ డబ్బులు నాలుగు వేలకు పెంచుతామని, కోడళ్ళకు 2500, చదువుకున్న ఆడపిల్లలకు స్కూటీలు పంపిణీ చేస్తానన్న హామీలు ఎప్పుడు అమలు చేస్తారని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గోవర్ధన్ రెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు బద్ధం శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మారేపల్లి పాపారావు, మహాలింగవురం ఎంపీటీసీ భవాని యాదగిరి, బి ఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గోపాల్, బిఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర నాయకుడు కోమటిరెడ్డి లక్ష్మీనరసింహారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాణిక్ రెడ్డి, నాయకులు గోవింద్ రెడ్డి, మహాలింగావురం మాజీ ఉపసర్పంచ్ చంద్రయ్య,పాల్గొన్నారు.

# దేశ అభివృద్ధి కోసం మోదీకి ఓటు వేయండి : కేంద్రమంత్రి మురుగన్



ఆమనగల్లు, మేజర్ న్యూస్ (మే 01 )దేశ భవిష్యత్తు, సుస్థిర పాలన కోసం పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని గెలిపించాలని కేంద్ర సమాచార పశుసంవర్ధక శాఖ మంత్రి మురుగన్ కోరారు. బుధవారం పట్టణంలోని బిజెపి కార్యాలయంలో కల్వకుర్తి నియోజకవర్గం బిజెపి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పోలింగ్ బూత్, శక్తి కేంద్ర ఇన్చార్జ్ లకు పలు సూచనలు సలహాలు అందజేశారు. అనంతరం కేంద్రమంత్రి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల వివరించి అభివృాఎద్ధి కోసం ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేయాలని సూచించారు. అదేవిధంగా జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు తల్లోజు ఆచారి కేంద్ర మంత్రి మురుగన్ ను పూలమాలలు.శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ సమావేశంలో బీజేపీ నాయకులు జక్క రఘునందన్ రెడ్డి, కండే హరిప్రసాద్, శేఖర్ రెడ్డి, బండల రాంచెందర్ రెడ్డి, నర్సిరెడ్డి, రాంభూపాల్ రెడ్డి, కాసుల వెంకటేష్, బక్కి కుమార్, గోపాల్ రెడ్డి, కృాఎష్ణ గౌడ్, రెడ్యా నాయక్, మాన్య నాయక్, పెద్దయ్య, వీరయ్య, దండు శ్రీను, గోరటి నర్సింహ, సురేందర్ గౌడ్, లక్ష్మణ్ రావు, నర్సింహ, రాఘవేందర్, దుర్గ ప్రసాద్, మోహన్ రెడ్డి, రఘుపతి గౌడ్, అనిల్ కుమార్, శ్రీకాంత్ సింగ్, చెన్నకేశవులు, చెక్కల లక్ష్మణ్, జల్కమ్ రవి తదితరులు పాల్గొన్నారు.

## గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకు కృషి చేయాలి : రవికుమార్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ చేవెళ్ల అభ్యర్థి గడ్డం రంజిత్ రెడ్డి గెలుపుకు జల్ పల్లి మున్సిపాలిటీ శ్రీ రామ కాలనీ ప్రజలు కృషి చేయాలని కోరారు రంగారెడ్డి జిల్లా చేనేత విభాగం అధ్యక్షులు మస్నా రవికుమార్. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బుధవారం 19వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా శ్రీరామ కాలనీ ప్రజలు ప్రతి ఒక్కరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని కోరారు.

# యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ

● రుణమాఫీ చేసి తీరుతాం అలా చేయకపోతే మాకు అధికారమెందుకు ● హరీశ్ రాజీనామా లేఖ సిద్ధంగా పెట్టుకో.. ● ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి



బషీరాబాద్ మేజర్ న్యూస్ (మార్చ్ 01): యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నహక సమావేశం బషీరాబాద్ మండల యువజన అధ్యక్షులు రాజ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. బైక్ ర్యాలీకి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి,పార్లమెంట్ తాండూర్ ఎన్నికల ఇంచార్జ్ కొనగాల మహేష్, యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఇంచార్జ్ కృష్ణం రాజు, హాజరయ్యారు. బషీరాబాద్ మండల కేంద్రంలోని అశ్విని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన. యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నహక సమావేశంలో ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి మాట్లాడుతూ... తెలంగాణ పార్లమెంట్ ఎన్నికల వేళ అధికార, ప్రతిపక్ష పార్టీ నేతల మధ్య రైతు రుణమాఫీ అంశం మాటల యుద్ధానికి దారి తీసింది. ఆగస్టు 15 లోగా ఏకకాలంలో రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేయటంతో పాటు కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలని.. అలా చేస్తే తాను తన ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తాని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీష్ రావు అధికార కాంగ్రెస్ పార్టీకి సవాల్ విసిరారు. గన్‌పార్క్ వద్దకు వెళ్లిన ఆయన.. జర్నలిస్టుల సాక్షిగా తన రాజీనామా లేఖను సమర్పిస్తున్నానని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డికి దమ్ముంటే తన సవాల్ స్వీకరించి.. రాజీనామాకు సిద్ధం కావాలన్నారు. హరీష్ రావు సవాల్‌పై ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి లేటుగా స్పందించారు. మండల కేంద్రంలోని అశ్విని కళాశాల ప్రాంగణంలో ఏర్పాటు చేసిన.యువజన కాంగ్రెస్ చేవెళ్ల పార్లమెంట్ ఎన్నికల సన్నహక సమావేశంలో ఆయన.. హరీష్ రావుపై తీవ్ర స్థాయిలో ఫైరయ్యారు. ఆగస్టు 15 లోపు కచ్చితంగా రూ. 2 లక్షల లోపు రుణమాఫీ చేసి తీరుతామని చెప్పారు. రైతులకు రుణమాఫీ చేయలేకపోతే తమకు అధికారమెందుకని ప్రశ్నించారు. ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేరుస్తుందని అన్నారు. ఆరు నూరైనా ఆగస్టు 15 లోపు రుణమాఫీ అమలు చేస్తామని హరీష్ రావు తన రాజీనామా లేఖను సిద్ధంగా



పెట్టుకోవాలని కౌంటర్ ఇచ్చారు. ఇది దృష్టిలో పెట్టుకొని తాండూర్ నియోజకవర్గ ప్రజలు హస్తం గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఆయన యువతను కోరారు.అంతకుముందు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. ఐదు సంవత్సరాలు అధికారంలో ఉండి తన సొంత మండలానికి ఏమి చేయని వాళ్ళు ఇప్పుడు ఏం చేయడానికి తిరుగుతున్నారు సిగ్గు లేకుండా అని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ కార్యకర్తల జోలికి వస్తే ఖబర్దార్ చూసే ఊరుకునే ప్రసక్తి లేదు. కాంగ్రెస్ యువజన నాయకుల ఎప్పుడు పార్టీ అండగా ఉంటుందని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ పాతాళానికి పడిపోయిందని అన్నారు. రానున్న రోజుల్లో నియోజకవర్గానికి 3000 ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని అన్నారు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తకు అందించే వరకు తమ విశ్రాంతి తీసుకోమని అన్నారుఇంటి నిర్మాణం తో పాటు బషీరాబాద్ లో ఆరు ఎకరాల ప్రభుత్వ స్థలంలో ప్రజలకు ఇళ్ల పట్టాలు ఇచ్చి ఇల్లు కట్టించే బాధ్యత తన తీసుకుంటామని అన్నారు.ప్రజలు ఇచ్చిన తీర్పుని స్వీకరించేది పోయి ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని మాజీ ఎమ్మెల్యే గ్రామాలు తిరుగుతున్నారో ప్రజలకు సమాధానం చెప్పాలని అన్నారు.



# ఎన్నికలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలి

ఎన్నికల పరిశీలకులు, అబ్జర్వర్ త్సెవాంగ్ గౌచో భాటియా, వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి, జిల్లా అడిషనల్ కలెక్టర్ లింగ్యానాయక్

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 1): పార్లమెంట్ ఎన్నికలను అధికారులు పకడ్బందీగా నిర్వహించాలని ఎన్నికల సాధారణ పరిశీలకులు, అబ్జర్వర్ త్సెవాంగ్ గౌచో భాటియా, వ్యయ పరిశీలకులు వరుణ్ రంగస్వామి, వికారాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్, కొడంగల్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి లింగ్యానాయక్ అన్నారు. మే13న జరిగే పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో కొడంగల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలో ఈవీఎం స్ట్రాంగ్ రూమ్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. అనంతరం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వ్యయ పరిశీలకుల టీంలతో వివిధ పార్టీల అభ్యర్థుల ఖర్చులకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అదే విధంగా కొడంగల్ మండలంలోని కస్తూర్‌పల్లి చెక్‌పోస్టును పరిశీలించి వాహనాల తనిఖీ చేపట్టారు. పోలింగ్ కేంద్రాల్లో బీఎల్‌వోలు, సెక్టార్ అధికారులతో ఓటరు స్లిప్పుల పంపిణీ గురించి అధికారులతో అడిగి తెలుసుకున్నారు. ఓటర్లు సీ విజిల్ యాప్



ద్వారా ఎన్నికల నిబంధనలను ఎవరైనా ఉల్లంఘిస్తే ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఎన్నికలకు సంబంధించి సలహాలు, సూచనల కోసం కంట్రోల్ రూమ్ నెం.08505 284080 ను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పార్టీ ప్రచారాలు, సమావేశాలకు లౌడ్ స్పీకర్‌లు, వాహనాలు ఇతర ఎన్నికల ప్రచారానికి అభ్యర్థులు సువిధ ద్వారా అనుమతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటి తహసీల్దార్ సురేశ్‌కుమార్, రెవెన్యూ అధికారులు రాంచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# రాగిడిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

● పీర్జాదిగూడ మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ● నగర బిఆర్ఎస్ అధ్యక్షుడు బండారి రవీందర్ ● పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్లో గడపగడపకు బీఆర్ఎస్

మేడిపల్లి మేజర్ న్యూస్ (మే 01): మల్కాజిగిరి పార్లమెంట్ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డి ని భారీ మెజార్టీ తో గెలిపించుకుందామని నగర మేయర్ జక్కా వెంకట్ రెడ్డి అన్నారు.పీర్జాదిగూడలో ఎన్నికల ప్రచారంలో కార్పోరేషన్ 5వ డివిజన్ అద్యక్షుడు మునికుంట్ల కిరణ్ కుమార్ గౌడ్ ఆద్వర్యంలో బుధవారం బిపియం కాలనీ, భూలక్ష్మికాలనీలో ఇంటింటికీ ప్రచారం నిర్వహించారు.ప్రచార కార్యక్రమంలో అధ్యక్షుడు బండారి రవీందర్.ప్రధాణకార్యదర్శి ఎడవెల్లి రఘువర్ధన్ రెడ్డిలు పాల్గొని కారుగుర్తుకు ఓటు వేసి అత్యదిక మేజారిటీతో బీఆర్ఎస్ మల్కాజిగిరి పార్లమెంట్ అభ్యర్థి రాగిడి లక్ష్మా రెడ్డిని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గుండ్లపల్లి సత్యనారాయణ గౌడ్, ప్రదీప్ కుమార్, ప్రమోద్ కుమార్, రాజు, మల్లేష్ యాదవ్ కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.



పీర్జాదిగూడలో ఇంటింటికి ప్రచారంలో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి, అధ్యక్షుడు బండారి రవీందర్లు

# శ్రమజీవుల చెమట చుక్కలతో సామ్రాజ్యవాదుల పునాదులు

● కార్మికులంతా ఏకమై హక్కులు సాధించుకోవాలి
● కార్మికులందరికీ మేడే శుభాకాంక్షలు
● సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ



పూడూరు మేజర్ న్యూస్ (ఎప్రిల్ 01): పాలకవర్గం ప్రభుత్వాలు సామ్రాజ్యవాదానికి సలాం కొడుతూ పేద ప్రజలను నాశనం చేస్తున్నాయని సిఐటియు జిల్లా కార్యదర్శి రామకృష్ణ అన్నారు. మే డే సందర్భంగా పూడూరు మండల కేంద్రంతో పాటు మన్నెగూడ మంచన్పల్లి గ్రామాలలో కార్మికులతో కలిసి జెండా ఆవిష్కరించడం జరిగింది .సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మికుల హక్కుల పోరాటం గురించి వివరించారు దేశం కులాలు మతాలు తో విచ్ఛిన్నం అవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులంత ఏకమై హక్కులు పోరాటాల దిశగా పయనించాలని సూచించారు దేశం మతోన్మాదుల చేతిలో కీలుబొమ్మగా మారి సామ్రాజ్యవాదులకు కార్పొరేట్ కార్పొరేటర్లకు నాయకులు కొమ్ముకాస్తున్నారని మండిపడ్డారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా పోరాడి కార్మికులు హక్కులు రక్షించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముజావీద్ రాజు, శ్రీనివాస్, వెంకటయ్య, నర్సింలు, వెంకటేష్, శివశంకర్, రామచంద్రి, రాములు, పండాలు, రమాదేవి చంద్రకళ మంజుల తదితరులు పాల్గొన్నారు.

# పేకాట రాయుళ్ల అరెస్ట్

● భోగారంలో ఐదుగురు ఆరెస్ట్ ముగ్గురు పరార్
● **30వేల నగదు, రెండు కార్లు, మూడు బైకులు సీజ్**

కీసర,మేజర్‌న్యూస్:గుట్టుచప్పుకాకుండా పేకాట ఆడుతున్న స్థావరంపై కీసర పోలీసులు మూకుమ్మడిగా దాడిచేశారు. బుధవారం జరిగిన పోలీసుల దాడిలో ఐదుగురు పట్టుబడగా మరో ముగ్గురు పరారైన్నట్లు కీసర సిఐ తెలిపారు. ఈమేరకు సిఐ వెంకటయ్య తెలిపిన వివరాల ప్రకారం...కీసర పోలీస్ స్టేషన్ పరిధిలోని బోగారం గ్రామ శివారులో కొంత మంది వ్యక్తులు ప్రభుత్వంచే నిషేదించబడిన పేకాట అడుతున్నరనే సమాచారం అందింది. దీంతో సిఐ వెంకటయ్య ఎస్ఐలు శ్రీనివాస్ రెడ్డి, మధులకు వారిని ఆదుపులోకి తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. దీంతో వారు భోగారం గ్రామంలోని పేకాట స్థావరంపై రైడ్ చేసి పేకాట ఆడుతున్న వ్యక్తులైన 1) కుమ్మరి లక్ష్మయ్య 2) సంకుర్ గణేష్, 3) తిప్పోజి జంగాలు, 4) బొక్క ప్రవీణ్ రెడ్డి, 5) డబ్బి నర్సింహా రెడ్డిలను పట్టుకొగా, ముగ్గురు వ్యక్తులు పారిపోయ్యారు. పారిపోయిన వ్యక్తుల గురించి విచారించగా వారు 6) స్వామి 7) కౌకుంట్ల నవీన్ రెడ్డి, 8) బార్ల శ్రీనివాస్ రెడ్డిలుగా గుర్తించారు. పట్టుబడ్డ వ్యక్తుల నుండి నాలుగు సెట్ల పేక ముక్కలు, రెండు కార్లు, మూడు బైకులు, ఐదు సెల్ ఫోన్ లు మరియు నగదు 30వేల నగదును స్వాధీన పరుచుకుని కీసర పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసుకున్నారు.

# బీజేపీ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణకు మద్దతుగా ప్రచారం



ఉపాధిహామీ కూలీలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై వివరిస్తున్న బీజేపీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 1):
బీజేపీ మహబూబ్‌నగర్ ఎంపీ అభ్యర్థి డీకే.అరుణకు మద్దతుగా పార్టీ నాయకులు ప్రచారం నిర్వహించారు. కొడంగల్ మండలంలోని పర్సాపూర్ గ్రామంలో బుధవారం కరపత్రాలతో ప్రచారం నిర్వహించారు. ఉపాధిహామీ పనులు చేస్తున్న కూలీల దగ్గరికి వెళ్లి కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలపై వివరించారు. మే 13న జరిగే ఎన్నికల్లో డీకే.అరుణను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి సూరారం రాకేశ్, కొడంగల్ పట్టణ అధ్యక్షుడు గంటి సర్వేశ్వర్, కిసాన్‌మోర్చా అధ్యక్షుడు శ్రీశైలం, బీజేవైఎం మండల అధ్యక్షుడు రామక్రిష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు మాడ్గుల మండలంలో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

**- ముఖ్య అతిథిగా హాజరుకానున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి - పార్టీ శ్రేణులంతా తరలివచ్చి విజయవంతం చేయాలి: మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు భట్టు కిషన్‌రెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 01): నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపును కాంక్షిస్తూ గురువారం మాడ్గుల మండల కేంద్రంలో కాంగ్రెస్ ఇంటింటి ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని మాడ్గుల మండల కాంగ్రెస్ అధ్యక్షులు, ఆమనగల్లు మార్కెట్‌కమిటి మాజీ చైర్మన్ భట్టు కిషన్‌రెడ్డి తెలిపారు. మండల కాంగ్రెస్, యువజన కాంగ్రెస్ మండల కమిటిల ఆధ్వర్యంలో ఉదయం 7గంటలకు ప్రారంభమయ్యే ఈ కార్యక్రమానికి కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, టిపిసిసి అధికార ప్రతినిధి ఠాగూర్ బాలాజీసింగ్, టిపిసిసి కార్యదర్శి సూధిని రాంరెడ్డి, మాడ్గుల జడ్‌పిటిసి గౌరవరం ప్రభాకర్‌రెడ్డి, ఎంపిపి గౌరవరం పద్మారెడ్డిలతో పాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు హాజరవుతున్నట్లు ఆయన వివరించారు. ఈమేరకు బుధవారం ఆయన మేజర్ న్యూస్‌తో మాట్లాడుతూ కేంద్రంలో కాంగ్రెస్‌కు అధికారమే లక్ష్యంగా చేపట్టే ఇంటింటి ప్రచారంలో మండలంలోని అన్ని గ్రామాల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్, యువజన కాంగ్రెస్, ఎన్‌ఎస్‌యుఐ నాయకులు, కాంగ్రెస్ ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ సెల్ కమిటీలు, కాంగ్రెస్ అభిమానులంతా తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని రెండు పార్లమెంట్ స్థానాలతో పాటు దేశవ్యాప్తంగా అత్యధిక లోక్‌సభ స్థానాలను కైవసం చేసుకొని రాహుల్‌గాంధీ సారధ్యంలో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధకారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. గడిచిన పదేండ్ల కాలంగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామిలను విస్మరించి నియంత పాలన సాగిస్తున్నట్లు విమర్శించారు. తెలంగాణలో గత బిఆర్‌ఎస్ ప్రభుత్వం ఏకపక్ష విధానాలతో అన్నివర్గాలను ఆందోళనకు గురిచేయగా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఆ పార్టీకి తగిన గుణపాఠం చెప్పినట్లు వివరించారు. బిజెపి, బిఆర్‌ఎస్‌ల పట్ల విశ్వాసం కోల్పోయిన ప్రజలు రాబోవు లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మద్ధతిచ్చి అధికారంలోకి తేవడం ఖాయమన్నారు.

# పదిలో సత్తా చాటిన, సైతాన్ ఝూన్సీ

**-ఆమెకు శాలువాతో సన్మానం - కాలిని ప్రెసిడెంట్ గౌరోజ్ శ్రీనివాస్ చారి**



యాచారం మేజర్ న్యూస్ (మే 01): పదిలో సత్తా చాటిన శ్రీ చైతన్య స్కూలు. ఇబ్రహీంపట్నం విద్యార్థిని సైతాన్ ఝూన్సీ 10. . సాధించింది. బుధవారం యాచారంలో శ్రీ సాయి నగర్ కాలనీలో కాలనీ ప్రెసిడెంట్ గౌరోజ్ శ్రీనివాస్ చారి శాలువతో సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ఈ విద్యార్థిని రోజు 12 గంటలు పుస్తకం పట్టేది. తన లక్ష్యాన్ని సాధించడం కోసం నిద్రను సైతం త్యాగం చేసింది. పట్టుదలతో చదివి చివరి వరకు తాను అనుకున్న లక్ష్యాన్ని సాధించడం తల్లిదండ్రులు అనిత కృాఎష్ణ. సంతోషపడ్డారు. ఎవరైనా కష్టపడితేనే ఉన్నత లక్ష్యాలకు చేరుకోవచ్చని తన కూతురు నిరూపించడంతో సమాజంలో గొప్ప మార్పు రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నక్క ముత్యాలు. నక్క శంకర్. జోగు మహేందర్. ఇందూరి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# శంకర్ పల్లిలో బిజెపి ఇంటింటి ప్రచారం

**బిజెపి పార్టీ అభ్యర్థిని ఆశీర్వదించాలని ప్రజలను కోరిన నాయకులు**



శంకర్ పల్లి మేజర్ న్యూస్( మే 1) ప్రధాని నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిజెపి అభ్యర్థిని గెలిపిస్తాయని బిజెపి సీనియర్ నాయకుడు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పరమేశ్వర్ రెడ్డి, బిజెపి సీనియర్ నాయకుడు ప్రభాకర్ రెడ్డి లు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలోని వివేకానంద నగర్, టీచర్స్ కాలనీ, గాయత్రి నగర్ కాలనీ లలో బుధవారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలవుతున్న పలు సంక్షేమ అభివృా ఎద్ధి పథకాలను వివరించారు. చేవెళ్ల బిజెపి పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు కృాఎషి చేయాలని సూచించారు. దేశానికి సుస్థిర పాలన అందించే సత్తా ఒక భారతీయ జనతా పార్టీకి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి ఇన్చార్జ్ వాసుదేవ్ కన్నా, మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు సురేష్ జిల్లా నాయకులు వీరేందర్, రాజ్ కుమార్, దయాకర్ రెడ్డి,పండిత్ రావు, బీజేవైఎం అధ్యక్షులు లోకేష్, వెంకటేష్, శ్రీకాంత్, విశ్వనాథ్ తదితరులు పాల్గొన్నారు.

# మేడేను పురస్కరించుకొని కార్మికులను సన్మానించిన కౌన్సిలర్ ఉషారాణి



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01) : కార్మికుల సమస్యల పరిష్కారానికి శక్తివంఛన లేకుండా కృషి చేయడం జరుగుతుందని నార్సింగి మున్సిపాలిటీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. బుధవారం అంతర్జాతీయ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని 17 వ వార్డుకు చెందిన కార్మికులను కౌన్సిలర్ ఉషారాణి సన్మానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల పరిష్కారంలో తాను ఎల్లప్పుడు ముందుంటానని తెలిపారు. ఎవరికి ఎలాంటి సమస్యలు వచ్చినా తమకు తెలియజేస్తే పరిష్కరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికురాలు వసంత, నాగమణి, లక్ష్మమ్మ, సూపర్‌వైజర్ జనార్ధన్‌రెడ్డి, వాటర్ లైన్‌మెన్ వెంకటేష్, సన్నీ, కిరణ్‌లను సన్మానించారు.

# మహేశ్వరంలో ఘనంగా మేడే వేడుకలు




మహేశ్వరం,మేజర్‌న్యూస్(మే 1): ప్రపంచ కార్మిక దినోత్సవం మే డే సందర్భంగా మహేశ్వరం తుక్కుగూడ మున్సిలిటీలోని మంఖాల పారిశ్రామిక వాడలలో సిఐటియు జెండాలను ఆవిష్కరించి ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్వాల రవికుమార్ మాట్లాడుతు కార్మిక హక్కుల కోసం జరిగిన పోరాటంలో అనేకమంది కార్మికుల రక్తంతో హక్కులు సాధించబడి ఎర్ర జెండాగా మారి హక్కుల సాధించగా, నేటి పాలకులు యాజమాన్యాల ప్రయోజనాల కోసం అనేక కార్మిక చట్టాలను రద్దుచేసి వాటి స్థానంలో లేబర్ కోడ్ లను ప్రవేశపెట్టి కార్మికులను అందాకారంలో నెట్టాలని కుట్ర చేస్తున్నాయన్నారు. కనీస వేతనం యజమాన్యాల ఇష్టానుసారంగా ఉండాలని చట్టబద్ధహక్కులైన ఈఎస్ఐ ఈపీఎఫ్ గ్రాడ్యుటి ఇలాంటి సమస్యలే కాక చట్టాలన్నీ యజమానియాలకు అనుకూలంగా మార్చి వారి లాభాలు పెంచేందుకు ప్రభుత్వాలు లొంగిపోయి చట్టాల మార్చారన్నారు. కనీస వేతనాలు ఎవరు చేయకుండా కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ డైలీ వర్కర్ పేరుతో శ్రమ దోపిడీ చేస్తూనే ఉన్నారన్నారు ప్రభుత్వ రంగాలలో గౌరవ వేతనం ఇస్తూ కనీస వేతనాలు అమలు చేయకుండా సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయకుండా ప్రజలను మోసచేస్తున్నాయన్నారు. కార్మిక సమస్యలే కాకుండా నిత్యవసర వస్తువుల ధరలు పెట్రోలు డీజిల్ గ్యాస్ ఇలాంటి చార్జీలు పెంచి ఆర్థికపరమైన సమస్యలు ఎక్కువ అయ్యేలా ప్రజలకు హాని చేస్తున్నారన్నారు మేడే రోజున కాఫీ కాకుల సాధన కోసం జరిగిన పోరాట స్ఫూర్తితో భవిష్యత్ కార్మిక వర్గం ఉద్యమాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెయింటర్స్ యూనియన్ అధ్యక్షులు పరమేష్ ,ఉపాధ్యక్షులు వెంకటేష్, కుమార్, యాదయ్య, వాన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు జూరాల శ్రీశైలం, కటికల శంకర్, కన్నయ్య, కానాపురం చెన్నయ్య, వెయ్యల రవి, సాయి, రాములు తదితరులు పాల్గొన్నారు

# బీజేఎంసీలోని కొత్త చెరువును కాపాడాలి

**కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీకాంత్**



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని గంధంగూడ ప్రాంతానికి చెందిన సర్వే నెంబర్ 66 లోని 4 ఎకరాల 13 గుంటల కొత్త చెరువు అన్యాక్రాంతం అవుతుందని కాంగ్రెస్ పార్టీ నాయకులు భోగాల శ్రీకాంత్ అన్నారు. బుధవారం రాజేంద్రనగర్ ఆర్డీవో కార్యాలయంలోని ఏవో ప్రవీణ్‌ను కలిసి సమస్యను వివరించి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భోగాల శ్రీకాంత్ మాట్లాడుతూ.. కొత్త చెరువు స్థలం రోజురోజుకు కబ్జా అవుతుందన్నారు. అయినా అధికారులు స్పందించడం లేదన్నారు. గత ఐదు రోజుల క్రితం గండిపేట్ మండల తహశీల్దార్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రాన్ని అందజేశానని, అయినా ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు.

# జిజ్ఞాస పోటీలలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి



బాలాపూర్ మేజర్ న్యూస్ (మే 01): బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు జిజ్ఞాస పోటీలలో రాష్ట్రస్థాయి ద్వితీయ బహుమతి పొందడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రాధిక తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బడంగ్పేట్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రాష్ట్ర ఉన్నత విద్య కమిషనరేట్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అన్ని సబ్జెక్టుల పోటీలను నిర్వహించారు. అనంతరం డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ....ప్రతి కళాశాల నుండి ఆరుగురు విద్యార్థులు ఒక టీముగా ఏర్పడి సంబంధిత సబ్జెక్టు అధ్యాపకులో పర్యవేక్షణ ఆయా సబ్జెక్టులలో ఒక అంశాన్ని ఎన్నుకొని చక్కగా పరిశోధన జరిపి క్షేత్ర పర్యటన చేసి ఇంటర్వ్యూలు నిర్వహించి ఒక ప్రాజెక్టును తయారు చేసి పోటీలలో పాల్గొంటారని ఆమె తెలిపారు. ఇలా రాష్ట్రవ్యాప్తంగా వచ్చిన ప్రాజెక్టులలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులకు ఎంపిక చేస్తారని అన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన ప్రతి సబ్జెక్టులోని విద్యార్థులకు ప్రథమ స్థాయి 30 వేల రూపాయలు ద్వితీయ స్థాయి 21 వేల రూపాయలు తృతీయ స్థాయి 12 వేల రూపాయలు బహుమతిగా ఇస్తూ సర్టిఫికెట్లు ప్రధానం చేస్తారని ప్రిన్సిపాల్ ఎస్ రాధిక పేర్కొన్నారు. ఈ సంవత్సరం జరిగిన జిజ్ఞాస పోటీలలో స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఏ విభాగం విద్యార్థులు ఎకనామిక్స్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కరీముల్లా పర్యవేక్షణలో కళ్యాణ లక్ష్మి అనే అంశాన్ని ఎన్నుకొని రాష్ట్రస్థాయిలో చక్కని ప్రదర్శన చేసి ద్వితీయ స్థాయిలో నిలిచి 21 వేల రూ.. తోపాటు సర్టిఫికెట్లు పొందడం జరిగిందని అన్నారు. సంస్కృతి భవన్లో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ ఉన్నత విద్యాశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం చేతుల మీదుగా బహుమతిని అందుకోవడం తెలిపారు. ఈ కార్యక్రమంలో యాదగిరిరెడ్డి జెడి, జెడి రాజేందర్ సింగ్, ఏజిఈ బాల భాస్కర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. రాధిక, ప్రాజెక్టు సూపర్వైజర్ డాక్టర్ కరీముల్లా, కళాశాల విద్యార్థులు అధ్యాపకులు తదితరులు పాల్గొన్నారు. ప్రాజెక్టు నిర్వహణలో పాల్గొని ప్రతిభ కనబరిచిన బిఏ విద్యార్థులు మంజూష, రాజేశ్వరి, నాగలక్ష్మి, సానియా, సందీప్, శ్రీ చందన విద్యార్థులకు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాధిక, వైస్ ప్రిన్సిపల్ బి అనిల్ కుమార్, తెలుగు అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ చంద్రోజి రావు, కాంట్రాక్టు లెక్చరర్ బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులకు మనస్ఫూర్తిగా అభినందనలు తెలిపారు. ప్రాజెక్టు నిర్వహణకు పూర్తిస్థాయిలో ప్రోత్సహించి రాష్ట్రస్థాయిలో కళాశాల కీర్తిని ఇనుమడింపజేసిన కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ రాధికకు విద్యార్థులు అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం కృతజ్ఞతలు తెలిపారు.

# కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్‌ని భారీ మెజారిటీతో గెలిపించాలి

## మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి





యాలాల మేజర్ న్యూస్ (మే 01)ః మండల పరిధిలో బుధవారం కోకట్ గ్రామం లో పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా పైలెట్ రోహిత్ రెడ్డి స్ట్రీట్ కార్నర్ సమావేశంలో పాల్గొని ప్రసంగించారుఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పాలనలో కష్టాల రాజ్యం కొనసాగుతుందని తాండూరు మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి విమర్శించారు. పార్లమెంట్ ఎన్నికలలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని కోకట్ గ్రామంలో నిర్వహించిన కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పాల్గొని బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరుపున ప్రచారం నిర్వహించారు. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీని నమ్మి మోసపోయారని అన్నారు. బీఆర్ఎస్ పార్టీ ప్రవేశ పెట్టిన అసరా, కళ్యాణలక్ష్మీ, కేసీఆర్ కిట్ పథకాలకు ఎగనామం పెట్టారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అస్తవ్యస్తంగా మారాయని విమర్శించారు. ఉద్యోగాలు ఇస్తామని నిరుద్యోగులను ఆగం చేసిందన్నారు. రూ. 2లక్షల రుణమాఫిలో రైతులను నట్టేట ముంచుతున్నారని మండిపడ్డారు.రుణమాఫీని అమలు చేయకుంటే దిగిపోతారా అంటూ తాండూరు ఎమ్మెల్యే మనోహర్ రెడ్డికి సవాల్ చేశారు.కాగ్నా నుంచి కోడంగల్‌కు నీళ్లు తరలిపోతుంటే చూస్తూ ఊరుకుంటున్నారని అన్నారు. అదేవిధంగా బీజేపీ నుంచి పోటీ చేస్తున్న కొండా విశ్వేశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తున్న రంజిత్ రెడ్డిలు స్వార్థ రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు.కాంగ్రెస్, బీజేపీలను నమ్మితే మరోసారి గోసపడతామన్నారు. బీసీల కోసం పోరాటం చేసిన కాసాని జ్ఞానేశ్వర్ ను బీఆర్ఎస్ పార్టీ నుంచి భారీ మెజార్టీతో గెలిపించుకుందామని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వికారాబాద్ జెడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయ్ కుమార్.గ్రంథాలయ మాజీ చైర్మన్ రాజుగౌడ్,మండల పార్టీ అధ్యక్షులు రవీందర్ రెడ్డి. నాయకులు అరవింద్ రెడ్డి. చంద్రశేఖర్ రెడ్డి.వివిధ గ్రామాల నేతలు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రీ- వాల్యువేషన్, రీ- కౌంటింగ్‌కు దరఖాస్తులు

- డి.ఈ.వో విజయ కుమారి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ ( మే 01)ః మేడ్చల్ - మల్కాజిగిరి జిల్లాలో 2024 లో పదవ తరగతి పరీక్షలు రాసిన విద్యార్థులు రీ - వాల్యువేషన్, రీ - కౌంటింగ్ కు ఫీజు చెల్లింపు కు సంభందించి హెడ్ ఆఫ్ అకౌంట్ వివరాలను జిల్లా విద్యా శాఖ విడుదల చేసింది. ఇందుకు సంభందించిన వివరాలను డీ .ఈ.వో విజయ కుమారి వెల్లడించారు. వాటి వివరాలు ఇలా ఉన్నాయి:2202 - ఎడ్యుకేషన్, స్పోర్ట్స్ ఆర్ట్స్ అండ్ కల్చర్, 01-జనరల్ ఎడ్యుకేషన్, 102 - సెకండరీ ఎడ్యుకేషన్, 06 - డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎక్సామినేషన్స్, 800 - యూజర్ చార్జీలు, డి.డి.ఓ కోడ్ - 2500 30 3001 ( ఎస్.బి.ఐ ) కు చాలన్ ద్వారా మాత్రమే చెల్లించాల్సి ఉంటుంది. రీ - వెరిఫికేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న వారు రీ - వాల్యువేషన్ కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని డి.ఈ.వో వెల్లడించారు. మార్కుల రీ - కౌంటింగ్ కు ఫలితాలు వెలువడిన 15 రోజుల లోపు దరఖాస్తు చేసుకోవాలనీ, ప్రతి సబ్జెక్టు కు రూ. 500 లు చెల్లించాల్సి ఉంటుందని, అలాగే, అభ్యర్థులు నేరుగా డైరెక్టర్ ఆఫ్ గవర్నమెంట్ ఎగ్జామినేషన్ కు గానీ, పోస్ట్ ద్వారా గాని దరఖాస్తు చేసుకోవచ్చున్నారు. రీ - వెరిఫికేషన్ కు మాత్రం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డౌన్ లోడ్ చేసి, డి.ఈ.వో కార్యాలయానికి పంపిన వాటిని మాత్రమే ఆమోదిస్తారన్నారు. బోర్డు కు పోస్ట్ ద్వారా పంపినవి ఆమోదించరన్నారు. అలాగే, రీ - వెరిఫికేషన్ కు రూ. 1000 లు ఈ నెల 15లోపు, హెడ్ ఆఫ్ అకౌంట్ ద్వారా చెల్లించి, మండల విద్యా శాఖ కార్యాలయానికి దరఖాస్తు చేసుకోవాలని డి.ఈ.వో విజయ కుమారి సూచించారు. ఇక ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలకు హాజరయ్యే విద్యార్థులు ఈ నెల 2 లోగా ఫీజు చెల్లించుకోవాలని డి. ఐ.ఈ.వో కిషన్ వేరుగా విడుదల చేసిన ప్రకటనలో కోరారు.

## రంజిత్ రెడ్డి గెలుపు చేవెళ్ల అభివృద్ధికి మలుపు



ఉపాధి హామీ కూలీలతో కాంగ్రెస్ నేతలు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 01)ః చేవెళ్ల కాంగ్రెస్ పార్టీ పార్లమెంటు అభ్యర్థి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించి చేవెళ్ల అభివృద్ధికి నాంది పలకాలని ఎంపీపీ సత్యహరిచంద్ర, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బిఎస్ ఆంజనేయులు పేర్కొన్నారు. పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం కుల్కచర్ల మండలం పరిధిలోని ముజాహిద్ పూర్ గ్రామ ఉపాధి హామీ కూలీలతో మాట్లాడారు... కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపడితే ప్రతి ఒక్క నిరుపేద కుటుంబానికి సరైన న్యాయం జరుగుతుందని చెప్పారు. బిజెపి పార్టీ మాటలకే తప్ప చేతలకు నోచుకోలేని పార్టీ అని ఎద్దేవా చేశారు. ప్రతి ఒక్కరు హస్తం గుర్తుకు ఓటు వేసి రంజిత్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తే అభివృద్ధిలో పరుగులు పెట్టిస్తాడని చెప్పారు. ఇప్పటివరకు ప్రతి గ్రామంలో ఇందిరమ్మ ఇచ్చిన ఇల్లు తప్ప ఏ ప్రభుత్వం ఇచ్చిన ఇల్లు లేవని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్టీ సెల్ నాయకులు రవీందర్, మండల నాయకులు చంద్రభూపాల్ రావు, సోమలింగం, షర్ఫుద్దీన్, భాస్కర్, కృష్ణయ్య, పులింగ చిన్న వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

## కొండకు అండగా బిజెపి శ్రేణుల ప్రచారం



ప్రచారం నిర్వహిస్తున్న బిజెపి శ్రేణులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 01)ః బిజెపి చేవెళ్ల పార్లమెంటు అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డికి మద్దతుగా బిజెపి శ్రేణులు జోరుగా ప్రచారం నిర్వహిస్తున్నారు. బుధవారం కుల్కచర్ల మండల పరిధిలోని తుపాకుల తండా, గాదె కాలనీలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సౌమ్య వెంకటరామిరెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గాదె మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ... సబ్బండ వర్గాలకు న్యాయం జరగాలంటే బిజెపితోనే సాధ్యమన్నారు. ప్రతి మహిళాకు మోదీ చేసిన మంచి పనులను వివరించడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు కాని హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేస్తుందని పేర్కొన్నారు. చేవెళ్ల అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలంటే బిజెపికి ఓటు వేసి కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగ్యం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి సిహెచ్ హనుమంతు, సీనియర్ నాయకులు చంద్రలింగం, రాంపూర్ రామకృష్ణ, బిజేవై అసెంబ్లీ కన్వీనర్ గడుసు మహిపాల్, మండల కోశాధికారి కాటనపల్లి మహిపాల్, కామన్ పల్లి శ్రీను, గాదె శ్రీను, చాపల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

# పోచారంలో ఘనంగా మేడే వేడుకలు

- కార్మికులను సన్మానించిన మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



కార్మికులను సన్మానించిన చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(మే 01) : మేడే సందర్భంగా పోచారం మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి బుధవారం కౌన్సిల్ సభ్యులు, సిఐటియు నాయకులతో కలసి మున్సిపాలిటీ కార్మికులను శాలువాలతో సత్కరించి మేడే శుభాకాంక్షలు తెలిపారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ యాదాద్రి పార్కులో ఈ మేరకు కార్మికులతో కలసి మేడే వేడుకలు జరుపుకున్నారు. అనంతరం కార్మికులకు భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్లు చింతల రాజశేఖర్, సింగిరెడ్డి సాయిరెడ్డి, బెజ్జంకి హరిప్రసాద్ రావు, సుర్వి రవీందర్ గౌడ్, సిఐటీయు జిల్లా నాయకులు చింతల యాదయ్య, ఎన్.సబిత, నాయకులు సామల బుచ్చిరెడ్డి, నల్లవెల్లి శేఖర్, నర్రి కాశయ్య, బద్దం జగన్ మోహన్ రెడ్డి, ఆకిటి బాల్‌రెడ్డి, భైరా ఐలయ్య, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కార్మికులకు భోజనాలు వడ్డిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి, తదితరులు.

## భవన నిర్మాణ సంఘం ఆధ్వర్యంలో

# కార్మిక దినోత్సవ వేడుకలు



సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (మే 01)ః కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో భవన నిర్మాణ సంఘం మండల అధ్యక్షుడు ఐలగారి కృష్ణయ్య, అధ్యక్షతన కార్మిక దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జండా ఆవిష్కరించి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డిసిసి జిల్లా ఉపాధ్యక్షుడు భీంరెడ్డి పాల్గొని మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో కార్మికులను ఆదుకుంటామన్నారు. ప్రతి ఒక్క కార్మికునికి ఇన్సూరెన్స్ తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ముదిరాజ్, కాంగ్రెస్ నాయకులు జోగు వెంకటయ్య గౌడ్, భవన నిర్మాణ సంఘం మండల ఉపాధ్యక్షులు నాగని రామచంద్రయ్య, ప్రధాన కార్యదర్శి దోమ్మ బాలయ్య, కోశాధికారి ఐలగారి నర్సింలు, కార్యదర్శి సేవకు శ్రీనివాస్, సలహాదారులు శావుకు వెంకట్రాములు, ఇప్పాయిపల్లి గడ్డమీని రాములు, గుడిసె అంజయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరిగే సభా స్థలాన్ని పరిశీలించిన మాజీ ఎమ్మెల్యే పైలెట్



యాలాల్, మేజర్‌న్యూస్ (ఏప్రిల్ 01)ః బషీరాబాద్ మండలాల ప్రజా ఆశీర్వాద సభ నేడు సా.5 గంటలకు లక్ష్మి నారాయణపూర్ సమీపంలో జరగనుండగా సభ ఏర్పాట్లను మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పరిశీలించారు. సభకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ పాల్గొననున్నారు. సభ స్థలాన్ని పరిశీలించిన వారిలో జడ్పి వైస్ చైర్మన్ బైండ్ల విజయ కుమార్, జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రాజు గౌడ్.

# పిడికిలెత్తిన ధైర్యం "మే డే"

● శ్రమదోపిడిని నిరసిస్తూ కార్మికులకు స్ఫూర్తి మే డే
● సీపీఐ నియోజకవర్గ నాయకులు ఎండీ. మైమూద్



మే డే దినోత్సవంలో మాట్లాడుతున్న సీపీఐ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (మే 1): పిడికిలెత్తిన ధైర్యం, శ్రమ దోపిడిని నిరసిస్తూ కార్మికులకు స్ఫూర్తినిస్తూ వేసిన ముందడుగే మే డే అని సీపీఐ కొడంగల్ నియోజకవర్గ నాయకులు ఎండీ.మైమూద్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహీం, సీపీఐ సీనియర్ నాయకులు ఇందనూర్ బషీర్ తదితరులు అన్నారు. మే డే ను పురస్కరించుకొని బుధవారం కొడంగల్‌లో వారు జెండాను ఆవిష్కరించి మాట్లాడారు. చికాగో ఉద్యమ స్ఫూర్తితో కార్మిక చట్టాల అమలు కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. 76 సంవత్సరాల స్వాతంత్ర్య భారతదేశంలో ప్రజాస్వామ్య పాలన అంతమైనా పెట్టుబడిదారుల విధానం కొనసాగుతుందని ఆరోపించారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లో 29 రద్దు చేయడం జరిగిందన్నారు. పెట్టుబడిదారులకు 4 కోడ్‌లను అనుకూలంగా కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని, విద్యుత్ బిల్లును బలవంతంగా రైతులపై, ప్రజలపై రుద్దే ప్రయత్నం చేస్తుందని ఆరోపించారు. కార్మిక చట్టాల పునరుద్ధరణ కోసం హమాలీ, ఆటో ట్రాన్స్‌పోర్ట్ కార్మికుల సమగ్ర సంక్షేమ చట్టం చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు ప్రమాద బీమా కింద రూ.10 లక్షలు, అంగన్‌వాడీ, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు అందించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ రంగ సంస్థలను రక్షించాలని, బ్యాంకులు కుదించరాదని, అన్నీ రకాల ఔట్ సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలన్నారు. ఉపాధిహామీ పథకాన్ని 200 రోజులకు పెంచుతూ కూలీలకు రూ.600 చెల్లించేందుకు పోరాటం చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శులు మూతుల రాజు, శ్యామ్ సుందర్, ఏఐవైఎఫ్ నాయకులు ఎండీ.ముస్తాఫ, గౌరారం లక్ష్మణ్, శ్రవణ్‌కుమార్, కె.లక్ష్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలందరూ స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి




ఆహ్మద్‌గూడ, ఆర్‌జికెలో ఫ్లాగ్ మార్చ్ నిర్వహించిన కీసర పోలీసులు

కీసర,మేజర్‌న్యూస్ః పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో ప్రజలందరూ భాధ్యతగా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కీసర సిఐ వెంకటయ్య సూచించారు. బుధవారం కీసర పోలీస్ స్టేషన్ పరిధిలో ని సమస్యాత్మకమైన ప్రాంతాల్లో ఒక్కటైన ఆహ్మద్‌గూడ రాజీవ్ గృహకల్ప కాలనిలో కీసర పోలీసులు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల్లో ప్రజలు ప్రతి ఒక్కరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఉండాలని సిఐ, ఎస్ఐలు పిలుపునిచ్చారు. రాజకీయ ఒత్తిడిలు, ప్రలోభాలు చేస్తే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు మధు, నాగరాజు, రాజశేఖర్, శ్రీనివాస్‌రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



# వికారాబాద్‌లో జంపింగ్ జపాంగ్స్

● రోజుకో పార్టీ మారుతున్న రాజకీయ పార్టీ నాయకులు
● ఎప్పుడు ఏ పార్టీలో ఉంటారో తెలియని పరిస్థితి
● నాయకులపై నమ్మకం కోల్పోతున్న కార్యకర్తలు
● అయోమయంలో కార్యకర్తలు, ప్రజలు
● వారి స్వార్థం.. స్వలాభం కోసం పార్టీలు మార్పు
● అసెంబ్లీ ఎన్నికల తరువాత వికారాబాద్‌లో అనేక మార్పులు

వికారాబాద్ మేజర్ న్యూస్ (ఎప్రిల్ 01)ః వికారాబాద్‌లో రాజకీయ పరిణామాలు రోజు రోజుకు ఆసక్తిగా మారుతున్నాయి. అసెంబ్లీ ఎన్నికల తరువాత కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే.. ఎవ్వరు ఏ పార్టీలో ఉంటున్నారో పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు అర్థం కాని పరిస్థితి నెలకొంటుంది. రాజకీయ పార్టీ నాయకులు, వ్యాపారులు వారి స్వార్థం, స్వలాభం కోసం అధికార పార్టీలోకి జంప్ అవుతున్నారు. ఆ పార్టీలో ఉండే కార్యకర్తలకు తమ అభిమాన నాయకుడు పార్టీ మారడంతో వారు అయోమయానికి గురవుతున్నారు. గతంలో ఉన్న రాజకీయ విలువలకు.. ఇప్పుడున్న రాజకీయ విలువలకు చాలా వ్యత్యాసం ఉందంటూ నాయకులను నమ్మె పరిస్థితి లేదనే చర్చ ప్రజల్లో కొనసాగుతుంది. తాజాగా జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ వర్సెస్ కాంగ్రెస్ మధ్య గట్టీ పోటీ జరిగిన విషయం తెలిసిందే. ఆ ఎన్నికల్లో నువ్వా.. నేనా.. అన్నట్లుగా వికారాబాద్‌లో పోటా పోటీగా సభలు సమావేశాలు పెట్టి దూం..దాంగా ఇరు పార్టీల నాయకులు ప్రచారం సమయంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీ నాయకులకు పెద్ద ఎత్తున గొడవ జరిగిన విషయం తెలిసిందే. ఆ గొడవలో ఇరు పార్టీల నాయకులు ఒకరినొకరు కొట్టుకున్న సంఘటన ఉన్నాయి. అంతేకాకుండా ప్రధానంగా ఎంపి రంజిత్‌రెడ్డి క్రియాశీలకంగా వ్యవహరించి ప్రస్తుత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌ను ఓడించడానికి ఎన్నో ప్రయత్నాలు చేశారు. కాని బీఆర్ఎస్ పార్టీ ఓటమి చెందడంతో రెండు పార్టీలలో అనేక మార్పులు చోటు చేసుకున్నాయి. అప్పట్లో ఎమ్మెల్యేగా పోటీలో ఉన్న స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను ఓడించడానికి విశ్వ ప్రయత్నాలు చేసిన రంజిత్‌రెడ్డి ఇప్పుడు నిర్మోహమాటంగా కాంగ్రెస్ పార్టీలో చేరడంతో అందరు ఆశ్యర్యానికి గురయ్యారు. ఇప్పుడు రంజిత్ రెడ్డిని గెలిపించాలంటూ గ్రామాలలో ప్రచారం చేయడంతో ప్రజలు గందరగోళానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. ఇదేమి రాజకీయం అంటూ నాయకులను నమ్మె పరిస్థితి లేదంటూ కార్యకర్తలు ప్రజలు రాజకీయ నాయకులపై విమర్శలు గుప్పిస్తున్నారు. ఈ మధ్య రాజకీయ నాయకులు ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలోకి వెళ్లడం వారికి అలవాటుగా మారిందంటూ చర్చించుకుంటున్నారు. త్వరలో బీఆర్ ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్‌లోకి భారీగా చేరికలు జరుగుతాయని సమాచారం. ముమ్ముందు వికారాబాద్ రాజకీయ పార్టీలలో ఇంకెన్ని మార్పులు చోటు చేసుకుంటాయో వేచి చూడాలి.




# నార్సింగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి షాక్

● పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01): నార్సింగి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి షాక్ తగిలింది. మున్సిపాలిటీకి చెందిన కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, కే.ఉషారాణి, గోపాల సునిత గణేష్, తెలంగాణ రాష్ట్ర పాడి పరిశ్రమ డెవలెప్‌మెంట్ చైర్మెన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన కౌన్సిలర్లను సీఎం ఖండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్లు మాట్లాడుతూ.. ప్రజలు కాంగ్రెస్ పార్టీనే విశ్వసిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో చేవెళ్ల అభ్యర్థి రంజిత్‌రెడ్డి గెలుపొందడం ఖాయమన్నారు. ప్రజలు బీజేపీ, బీఆర్ఎస్‌లను నమ్మడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముంగి జైపాల్‌రెడ్డి, గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే.అశోక్ యాదవ్, కౌన్సిలర్లు అమరేందర్‌రెడ్డి, మైలారం నాగపూర్ణ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి

● జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి



బేగంపేట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న జడ్పీటీసీ

కందుకూరు,మేజర్ న్యూస్ (మే 01): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ళ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని జడ్పీటీసీ బొక్క జంగారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని బేగంపేట్ గ్రామంలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. జంగారెడ్డి ఆధ్వర్యంలో గ్రామ శాఖ అధ్యక్షుడు జాపాల బలరామ్ అధ్యక్షతన ఇంటింటికి తిరిగి రంజిత్‌రెడ్డి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా జడ్పీటీసీ మాట్లాడుతూ... కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రచారంలో వర్కింగ్ ప్రెసిడెంట్ రాణప్రతాప్ రెడ్డి, డిల్లీ శ్రీధర్ ముదిరాజ్, సోలిపేట అమరేందర్‌రెడ్డి, యూత్ అధ్యక్షుడు నర్సింహచారీ, కృష్ణ రామ్‌భూపాల్‌రెడ్డి, ఆనేగౌని పాండుగౌడ్, కళ్ళెం సదానంద్ గౌడ్, మంద సాయిలు, మూల హన్మంత్‌రెడ్డి, వట్నాల ఈశ్వర్ గౌడ్, అశోక్, జ్ఞానేశ్వర్ చారీ, విష్ణువర్ధన్‌రెడ్డి, జి.సత్యనారాయణరెడ్డి, శ్రీను, దయ్యాల శ్రీనివాస్, మేకం కుమార్, జి.శ్రీనివాస్, మల్లేష్, రవీందర్, జంగయ్య, రామకృష్ణ, వెంకటేష్, దయ్యాల మల్లయ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పట్నంలో ఘనంగా మేడే ఉత్సవాలు

ఇబ్రహీంపట్నం, మేజర్ న్యూస్ (మే 01):

ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో సిపిఐ జెండాను ఆవిష్కరించారు. బుధవారం రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ ప్రాంగణం సమీపంలో సిపిఐ నాయకులు కావలి నరసింహ ముఖ్య అతిథులుగా హాజరై ప్రపంచ కార్మిక దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కార్మిక హక్కులు పరిరక్షించడంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని విమర్శించారు. కార్మిక హక్కుల సాధనకై కార్మిక సంఘాల నాయకులు సంఘటితంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ప్రైవేటు కంపెనీలలో విధులు నిర్వహిస్తున్న కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రపంచంలో హక్కుల సాధన కోసం ఎంతోమంది కార్మికుల త్యాగ ఫలితమే నేడు ప్రపంచ కార్మికుల దినోత్సవం జరువుకుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పి నీలమ్మ, నర్ల శ్రీశైలం, లక్ష్మయ్య, యాదగిరి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ పార్టీలు ఎన్నికలు సాఫీగా జరిగేలా సహకరించాలి

● నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహల్ శర్మ



సమావేశంలో మాట్లాడుతున్న నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహల్ శర్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (మే 01)ః ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేస్తూ పోలింగ్ ప్రక్రియ సజావుగా జరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు వికారాబాద్ నియోజకవర్గం అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, అదనపు కలెక్టర్ రాహల్ శర్మ అన్నారు. బుధవారం రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో పార్లమెంటరీ ఎన్నికలను పురస్కరించుకొని వికారాబాద్ నియోజకవర్గానికి సంబంధించిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...

జిల్లాలో ఎన్నికలు సజావుగా, ప్రశాంత వాతావరణంలో జరిగే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రాజకీయ పార్టీలు ఎన్నికల ప్రవర్తనా నియమావళి అనుసరించి ఎన్నికలు సాఫీగా, సజావుగా జరిగేలా సహకరించాలన్నారు. ప్రజలు అధిక సంఖ్యలో పోలింగ్‌లో పాల్గొని స్వేచ్ఛాయుతంగా ఓటు హక్కును వినియోగించుకునేలా రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకారం అవసరమని ఆయన అన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అన్ని మౌలిక సౌకర్యాలతో పాటు వేసవిని దృష్టిలో పెట్టుకొని త్రాగునీరు, అత్యవసర మందులను అందుబాటులో ఉంచే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన వివరించారుఈ సమావేశంలో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, సిపిఎం రాజకీయ పార్టీల ప్రతినిధులతో పాటు వికారాబాద్ తహసిల్దార్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసిల్దార్ అనిత పాల్గొన్నారు.

# 16వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధం

● భక్తుల సౌక ర్యార్థం చీర్యాల్ ఆలయ పరిసరాల్లో చలువ పందీళ్ల ఏర్పాటు ● అంగరంగ వైభవంగా జరుగనున్న శ్రీలక్ష్మీనృసింహ్మాస్వామవారి కళ్యాణం ● 3నుండి 6వ తేది వరకు బ్రహ్మోత్సవాలు, నగరంతో పాటు పలు జిల్లాల నుండి భక్తుల రాక ● భక్తుల ర ద్దీకి అనుగుణంగా అన్ని ఏర్పాట్లు చేస్తున్నాం... ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ



గర్భగుడిలోని
శ్రీ లక్ష్మీనృసింహ్మ స్వామివారు.

కీసర,మేజర్‌న్యూస్ః శ్రీచీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి దేవస్థానం షోడశ 16 వ వార్షిక బ్రహ్మోత్సవాలకు సర్వం సిద్ధమైంది. ఆలయ బ్రహ్మోత్సవాలు ప్రతియేడులాగే అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు ఆలయ చైర్మన్ మల్లారపు లక్ష్మీనారాయణ ప్రతి ఏర్పాటును క్షుణంగా పరిశీలిస్తున్నారు. స్వామివారి దర్శనంకు వచ్చే భక్తులకు ఏలాంటి అటంకం కలుగకుండా ఉండేలా చర్యలు చెప్పడుతున్నారు. ప్రధానంగా వేసవిని దృష్టిలో పెట్టుకొని భక్తుల రద్దీకి అనుగుణంగా క్యూలైన్ల ఏర్పాటుతో పాటు వారికి మంచినీరు, మజ్జిగ అందజేత వంటి అంశాలను ప్రత్యేకంగా పరిశీలిస్తున్నారు.

**రేపటి నుండి బ్రహ్మోత్సవాలు ప్రారంభం.....**

శ్రీ చీర్యాల లక్ష్మీ నృసింహ స్వామి వారి షోడశ (16 వ) వార్షిక బ్రహ్మోత్సవాలు రేపటి నుండి అనగా 3వ తేదీ(శుక్రవారం) నుండి 6వ తేది సోమవారం వరకు జరగనున్నాయి. మొదటిరోజు సాయంత్రం 5 గం.లకు ఆలయ ఫౌండర్ –చైర్మన్ మల్లారపు లక్ష్మీ నారాయణ ఇంటి దగ్గర నుండి చీర్యాల గ్రామంలో ఊరేగింపుగా తిరిగి స్వామి దేవాలయానికి చేరుకుంటారు. 4వ తేది శనివారం రోజున స్వామివారికి పంచామృత నవ కళాశాభిషేకం, విశ్వక్సేన పూజ, పుణ్యావచనం, రక్షాబంధనం, అఖండ జ్యోతి స్థాపన, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, సుదర్శన నరసింహయాగం వివిధ పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి. 5వ తేది ఆదివారం రోజున ఉదయం 10 గంటలకు శ్రీ యాదాద్రి ప్రధానార్చకులు నల్లందిగులు నృసింహ చార్యులు ఆధ్వర్యంలో ఆలయ చైర్మన్ చేతుల మీదుగా శ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి వారి తిరిగి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణ మధ్య ఘనంగా జరగనుంది. 6వ తేది సోమవారం రోజున మహా పూర్ణాహుతి, శతఘటాభిషేకం, అలంకరణ, పంచహారతులు చక్రస్నానంతో ఈ యొక్క బ్రహ్మోత్సవాలు ముగుస్తాయి.



స్వామివారి కళ్యాణం కోసం ఏర్పాటు చేసిన మహామండపం.



బ్రహ్మోత్సవాలకు ఆహ్వానిస్తున్న ఆలయ దర్మకర్తలు.

**భక్తులకు ఏలాంటి అటంకం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నాం... చైర్మన్ లక్ష్మీనారాయణ**



ఆలయ 16వ వార్షిక బ్రహ్మోత్సవాలకు విచ్చేసే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని ఏర్పాట్లను చేస్తున్నాం. ప్రతి సంవత్సరం లాగే ఈసారి కూడా స్వామి వారి బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేసే అవకాశం ఉంది. ఈసారి వేసవి సెలవులు కూడా ఉండడంతో భక్తులు అవసరమైన చోట్ల మంచినీటి సౌకర్యం, చలువ పందిర్లు, మెడికల్ క్యాంపు ఏర్పాటు చేస్తున్నాం. ఆలయ బ్రహ్మోత్సవాలు మూడు రోజులు ఉండనుండగా శ్రీశ్రీశ్రీ చీర్యాల లక్ష్మీనరసింహస్వామి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిత్య అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నాం. ప్రతిరోజు ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి.

# పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే సమస్యలకు పరిష్కారం

## మాజీఎమ్మెల్యే ఆనంద్



వికారాబాద్, మేజర్‌న్యూస్ (మే 01)ః పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలిస్తేనే మన సమస్యలకు పరిష్కారం అవుతాయని మాజీఎమ్మెల్యే ఆనంద్ అన్నారు. వికారాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని జాంబాపూర్ తండాలో నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రచారంలో భాగంగా గ్యారెంటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ ప్రజలని మోసం చేసిందని, మన సమస్యలు పరిష్కారం అవ్వాలంటే బీఆర్ఎస్ పార్టీ గెలవాలన్నారు. మరోసారి మోసపోకుండా కారు గుర్తుకు ఓటు వేసి పొరపాటును సరిదిద్దుకుందాం అని పిలుపునిచ్చారు. కారు గుర్తుకు ఓటు వేసి కాసాని జ్ఞానేశ్వర్ గారిని భారీ మెజారిటీ తో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ అనిత అనంతయ్య, నాయకులు అనంతయ్య, చందర్, శ్రీనివాస్,గోవర్ధన్, హన్మంతు, యాదయ్య, శివయ్య, బోవయ్య, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాలు జరిపిన, ప్రోత్సహించిన కఠిన చర్యలు

★ జిల్లా సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (మే 01)ః బాల్య వివాహాలు జరిపిన, ప్రోత్సహించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా సంక్షేమ శాఖ అధికారి జ్యోతి పద్మ అన్నారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం, చైల్డ్ లైన్ సంయుక్తంగా బాల్య వివాహాలపై తీసుకోవాల్సిన చర్లపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా సంక్షేమ అధికారి జ్యోతి పద్మ మాట్లాడుతూ.. ఈ నెలలో వచ్చే అక్షయ తృతీయ సందర్భంగా ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లుగా సమాచారం ఉంటే ముందస్తుగా అంగన్వాడీ టీచర్లు, ప్రజా ప్రతినిధులు గ్రామాల్లో ఉండే ప్రజలు, పూజారులు, ఖాజీలు, పాస్టర్లు, పెళ్లి జరిగే ఫంక్షన్ హాల్ యజమానులు జిల్లాలోని డిసిపియు అధికారులకు లేదా చైల్డ్ లైన్ సిబ్బందికి సమాచారం అందించాలని ఆమె తెలిపారు. ఒకవేళ బాల్యవివాహానికి కుటుంబ సభ్యులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు ఎవరైనా సహకరించిన వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని ఇట్టి విషయంలో ఎవరిని ఉపేక్షించమని తెలిపా రు. ఇప్పటికే ఐసిడిఎస్, మిషన్ వాసల్య సిబ్బంది బాల్య వివాహాల నిర్మూలనకై క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. గ్రామాల్లో , తండాల్లో జరిగే బాల్య వివాహాలు అరికట్టడానికి బాల్య వివాహ నిరోధక అధికారులకు, రెవెన్యూ, పంచాయతీరాజ్, పోలీస్ శాఖ అధికారుల, ప్రజా ప్రతినిధులు సహకరించాలని ఆమె కోరారు. సమీక్ష సమావేశానికి జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధికారులు శ్రీకాంత్, ఆంజనేయులు, చైల్డ్ లైన్ ప్రతినిది రాజు నాయక్, హబ్బు కోఆర్డినేటర్ బలరాం నాయక్, సఖి ప్రతినిధి యశోద లతో పాటు సంబంధిత విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటర్మీడియట్ సప్లీమెంటరీకి నేడే పరీక్ష ఫీజు చెల్లించాలి

## జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్ తెలిపారు



వికారాబాద్‌జిల్లా ప్రతినిది, మేజర్‌న్యూస్ (మే 01)ః ఇంటర్మీడియట్ సప్లీమెంటరీ పరీక్షలు వ్రాసే విద్యార్థులు మే2 తేదీలోగా పరీక్ష ఫీజు సంబంధిత కళాశాలలో చెల్లించాలని జిల్లా ఇంటర్ నోడల్ అధికారి ఎన్.శంకర్ తెలిపారు. ఫెయిలైన విద్యార్థులు, సబ్జెక్టు ఇంప్రూవ్ మెంట్ వ్రాసే విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రికౌంటింగ్, రివెరిఫికేషన్ కు అప్లై చేసుకునే విద్యార్థులు మే 2 లోగా ఆన్లైన్ లో మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు.

# ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం

## సభ ప్రాంతాన్ని పరిశీలించిన పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (మే 1)ః

ప్రజల అండతో ప్రజా ఆశీర్వాద సభను విజయవంతం చేద్దాం అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. తాండూరు సెగ్మెంట్ లో నీ బషీరాబాద్ యాలల మండలలకు సంబంధించి బి ఆర్ ఎస్ పార్టీ ఆశీర్వాద సభను నేడు గురువారం నాడు సాయంత్రం లక్ష్మి నారాయణపూర్ చౌరస్తా ప్రాంతంలో ఏర్పాటు చేసిన విశయం తెలిసిందే. ఇందుకు సంబంధించి బుదవారం నాడు పలువురు ప్రజాప్రతినిధులు నేతలతొ కలసి పైలెట్ రోహిత్ రెడ్డి సభా ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... బి ఆర్ ఎస్ పార్టీ కి ప్రజల్లో ఆదరణ చాలా బాగా ఉన్నదని అన్నారు. తాము చేపట్టిన ఎన్నికల ప్రచారానికి గ్రామాల్లో ప్రజలు తండోపా తండాలుగా తరలి వచ్చారు అని ఆయన గుర్తు చేశారు. ప్రస్తుతం ఎండలు దంచి కొట్టడంతో సభకు వచ్చే వారికీ ఎలాంటి ఇబ్బందులూ లేకుండా పార్టీశ్రేణులు అన్నీ జాగ్రత్త చర్యలూ తీసుకోవాలి అని రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ వెంట నేతలు రాజు గౌడ్, విజయ్ కుమార్, రెడ్డి తదితరులు ఉన్నారు.

## విద్యుత్ కార్యాలయంలో ఘనంగా మేడే వేడుకలు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):ఎంతోమంది అమరుల ప్రాణాల త్యాగాలతోనే కార్మిక హక్కులను సాధించుకోగలిగామని విద్యుత్ ప్రాంతీయ అధ్యక్షులు లక్ష్మీనారాయణ గౌడ్ పేర్కొన్నారు.మేడే పురస్కరించుకొని బుధవారం కందుకూరు డివిజన్ విద్యుత్ కార్యాలయం వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ. ఎంతోమంది అమరుల ప్రాణాల త్యాగాలతోనే కార్మిక హక్కులను సాధించుకోగలిగామని అన్నారు.మేడే స్ఫూర్తితో కార్మికులు, ఉద్యోగులు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ కార్యదర్శి సుజాత హుస్సేన్, డివిజన్ అధ్యక్షులు రమేష్ కుమార్,కార్యదర్శి నరేందర్ రెడ్డి,కార్యనిర్వాహక అధ్యక్షులు శ్రీనివాస్,ఉప కార్యదర్శి పిన్నాంశెట్టి లక్ష్మణ్, రాజోజి, షాబుద్దీన్,శ్రవణ్ కుమార్,శేఖర్, రామనాథం, వస్య నాయక్ తో పాటు విద్యుత్ కార్మికులు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యం



జల్ పల్లి, మేజర్ న్యూస్ (మే 01):యువతి అదృశ్యమైన సంఘటన పహాడీ షరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాల ప్రకారం. బాలాపూర్ మండలం జల్ పల్లి గ్రామం శ్రీ రామ కాలనీకి చెందిన సంగం పద్మమ్మ కు ఒక కుమార్తె,ఒక కుమారుడు ఉన్నారు. ఆమె కుమార్తె కావేరి వయస్సు 18 సంవత్సరాలు. ఆమె ఇంటి పక్కనే ఉన్న అల్లం వెల్లుల్లి పేస్ట్ కంపెనీలో పని చేస్తుంది. ప్రతిరోజు ఆమె కుమార్తె కావేరి 10: గంటలకు పనికి వెళ్లి 7: గంటలకు ఇంటికి తిరిగివస్తుంది. అయితే గత నెల 28న సుమారు 10 గంటలకు ఆమె కుమార్తె పనికి వెళ్తున్నానని చెప్పి ఇంటి నుండి వెళ్ళింది. కానీ రాత్రి 8 గంటల వరకు ఇంటికి తిరిగి రాలేదు. ఆమె ఫోన్ స్విచ్ ఆఫ్ రావడంతో, తన కుమార్తె కోసం బంధువుల వద్ద, చుట్టుపక్కల ప్రాంతాల వద్ద వెతికిన ఫలించలేదు. కావున తగు చర్యలు తీసుకోవాలని సంగం పద్మమ్మ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## వడదెబ్బతో గుర్తుతెలియని వ్యక్తి మృతి



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 01):గుర్తు తెలియని వ్యక్తి వడ దెబ్బతో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన కందుకూరు పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సీఐ మక్బుల్ జానీ తెలిపిన వివరాల ప్రకారం గత నెల ఏప్రిల్ 29 తేదిన కందుకూరు మండల కేంద్రంలో గుర్తు తెలియని సుమారు 60 నుండి 65 సంవత్సరాల వ్యక్తి అనారోగ్య బాధపడుతుండగా కందుకూరు పోలీసులు గుర్తించి వెంటనే 108 అంబులెన్స్‌లో చికిత్స నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి పంపించినట్లు తెలిపారు. చికిత్స పొందుతూ బుధవారం మరణించారు.వడ దెబ్బతో మరణించినట్లు ఉస్మానియా వైద్యులు ధృవీకరించినట్లు సీఐ తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తి గురించి తెలిసిన వారు కందుకూరు పోలీస్టేషన్ సమాచారం అందించాలని సీఐ కోరారు.

## దాసర్లపల్లిలో పెద్దమ్మతల్లి దేవాలయ నిర్మాణ పనులు ప్రారంభం



కందుకూరు, మేజర్‌న్యూస్ ( మే 01): కందుకూరు మండలం దాసర్లపల్లి గ్రామంలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకులు కుర్మమోని జయేందర్ ముదిరాజ్ తన సొంత నిధులతో పెద్దమ్మతల్లి దేవాలయం నిర్మాణం చేపడుతున్నారు.పురోహితులు రేవళ్ళే రాజు శర్మ ఆధ్వర్యంలో హోమం, ప్రత్యేక్య పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా జయేందర్ మాట్లాడుతూ... దాసర్లపల్లి దేవాలయం జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లి దేవాలయం తరహాలో నిర్మాణం చేపట్టి మరో పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దుతామని ఈసందర్భంగా ఆయన అన్నారు. కార్యక్రమంలో ఎ.లింగం ముదిరాజ్, మాజీ సర్పంచ్ జయమ్మజంగయ్య, పి.రాములు ముదిరాజ్, మండల ముదిరాజ్ సంఘం యూత్ అధ్యక్షుడు కొర్వి సురేందర్ ముదిరాజ్, పొలమోని రాములు, తిరుపతి ముదిరాజ్, పి.రంగయ్య, యాదయ్య, మీగడి శేఖర్, గ్రామ శాఖ అధ్యక్షుడు ఎ.నర్సింహ, కె.దశరథ, మీగడి కృష్ణయ్య, కె.దయాకర్, కుమార్, రాజు ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

# పట్టణంలో మేడే వేడుకలు



ఆమనగల్లు, మేజర్ న్యూస్( మే 01) ఆమనగల్లు మండల కేంద్రంలో సీఐటీయూ ఆధ్వర్యంలో అంతర్జాతీయ కార్మిక దినోత్సవ మే డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద కార్మిక జెండాను ఆవిష్కరించారు. సిఐటియు జిల్లా నాయకులు శివశంకర్ మాట్లాడుతూ ప్రపంచ కార్మికులారా ఏకంకండి మతోన్మాద బిజెపి విచ్ఛిన్నకర శక్తులను ఓడించాలని కోరారు. దేశంలో మేడే పోరాటాల స్ఫూర్తితో పెట్టుబడుదారుల పాలకవర్గాల దోపిడీ మహిళలపై జరుగుతున్న దాడులు అణిచివేతలో దౌర్జన్యాలకు వ్యతిరేకంగా పోరాడి హక్కులు సాధించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్లు మున్సిపాలిటీ కార్మికులు . సిఐటియు నాయకులు.తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిని అత్యధిక మెజార్టితో గెలిపిద్దాం..



మణికొండ, మేజర్ న్యూస్ (మే 1): బిజెపికి ఓటు వేసి అత్యధిక మెజార్టితో గెలిపించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ నరేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా మనికొండ మున్సిపల్‌లోని నెక్నాంపూర్‌లో బిజెపి ఆధ్వర్యంలో చెవె ళ్ల పార్లమెంట్ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్‌రెడ్డి మద్దతుగా గడపగడపకు ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షులు సి.బీరప్ప, రాష్ట్రనాయకులు జె.సిద్దప్ప, పి.సత్యనారాయణ, జిల్లా నాయకులు ఎమ్. రాఘవరెడ్డి, ఇంద్ర, శంకర్‌సింగ్, కౌన్సిలర్ శ్వేత, కో అప్షన్ మెంబర్ లక్ష్మీ, వేణు, శ్రీనివాస్‌రెడ్డి, నరసయ్యాచారి, నర్సింగరావు, బి. శివకుమార్, రవికాంత్‌రెడ్డి, వై. యాదయ్య, శివ, వెంకటాచారి, శివరాంరెడ్డి, రాజేష్, అనితాదేవి, సంగీత, సుజాత, వివిధ భూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల హక్కుల కోసం పోరాటం చేయాలి

### -ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి



చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 01) : చేవెళ్ల మండల కేంద్రంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 138వ మేడే దినోత్సవాన్ని ఘనంగా చేవెళ్ల మండలంలోని బుధవారం అనెక్స్ గ్లాస్ కంపెనీ, చేవెళ్ల మండల కేంద్రంలో శంకర్‌పల్లి చౌరస్తా దగ్గర ఏఐటీయూసీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వడ్ల సత్యనారాయణ జెండా ఆవిష్కరించారు. చేవెళ్ల మండల కేంద్రంలో శంకర్‌పల్లి చౌరస్తాలో ఏఐటీయూసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు కె.రామస్వామి జెండాలను ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... కేంద్రంలో నరేంద్రమోడీ రాష్ట్రంలో కేసీఆర్ కార్మికుల హక్కులను కాలరాస్తున్నారని కార్మికులకు ఇచ్చిన డిమాండ్లను పరిష్కరించడంలో విఫలం చెందారన్నారు. కనీస వేతనాలు ఇవ్వడం లేదని కార్మికులకు పీఎఫ్, గ్రాటివిటీ ఉద్యోగ భద్రత ఈఎస్ఐ ఇవ్వాలని, లేబర్ కోడ్‌రద్దు చేసి 44కార్మిక చట్టాలను అమలు చేయాలని 8గంటల పనిదినాలు అమలు చేయాలన్నారు. కార్మికులంతా ఐకమత్యంగా ఉండి హక్కుల కోసం పోరాటాలు చేయవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఏఐకేఎస్‌రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రభులింగం, కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి మక్బుల్, శంకర్‌పల్లి మండల కార్యదర్శి సుదీర్, చంద్రయ్య, ఏఐటీయూసీ మండల అధ్యక్షులు శివ, బీకెఎంయూ జిల్లా అధ్యక్షులు అంజయ్య, నాయకులు యాదగిరి, ఆనందం, మురళి, లలిత, సుగుణమ్మ, యాదమ్మ, రమాదేవి, శ్రీనివాస్, మాదవ్‌రెడ్డి, ఇంద్రారెడ్డి, శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, రంజిత్, మల్లారెడ్డి, శ్రీను, కృష్ణ తదితరులు ఉన్నారు.

# యుఎల్‌సి నిర్మాణం..

- రెవెన్యూశాఖ అధికారుల లాలూచీ...
- బాజాప్త యూఎల్‌సిలో నిర్మాణం...








మణికొండ, మేజర్ న్యూస్ (మే 1): మణికొండ మున్సిపల్‌లో ని నెక్నాంపూర్ సర్వే నెంబర్ 140లో యుఎల్‌సిలో నిర్మాణం యుఎల్‌సి ల్యాండ్ అని తెలిసి గత టిపిఓ అరాచకం ప్రభుత్వ భూములకు నిర్మాణానికి అనుమతులు ఇచ్చి గద్ద మీద కూర్చున్న అధికారి. యూఎల్‌సి నిర్మాణం అడ్డుకునే నాథుడు కరువైన సందర్భంగా యుఎల్‌సి భూములకు రెక్కలు వచ్చాయి. నెక్నాంపూర్ గ్రామ పంచాయితీలో యూఎల్‌సి ల్యాండ్‌లో ఇష్టానుసారంగా నిర్మాణం చేస్తుంటే రెవిన్యూ, మున్సిపల్ అధికారుల మౌనం వెనుక రహస్యం ఏంటని ప్రజలు ఆశ్చర్యానికి గురౌవుతున్నారు. అర్బన్ సీలింగ్ ల్యాండ్ నిర్మాణాలు చేస్తుంటే రానున్న రోజుల్లో ప్రభుత్వ భూములు అనేవి కానరాని దయనీయ పరిస్థితి చేరుకునే లాగ ఉన్నదని, కాబట్టి రెవెన్యూ అధికారులు వెంటనే స్పందించి నిర్మాణాలు జరుగకుండా చూడా మున్సిపల్ అధికారులు గత టౌన్ ప్లానింగ్ అధికారి ఇచ్చిన అనుమతులు రద్దు చేయాలని స్థానికులు కొరుతున్నారు.

## నంది వనపర్తిలో ఘనంగా మే డే ఉత్సవాలు

- కార్మికులకు శాలువతో ఘనంగా సన్మానం

మాజీ ఎంపీపీ రాచర్ల

- బి.యన్.రెడ్డి ట్రస్ట్ చైర్మన్ శేఖర్ రెడ్డి





యాచారం మేజర్ న్యూస్ ( మే 01): మండల పరిధిలో నంది వనపర్తి లో మేడే ఉత్సవాలు కాంగ్రెస్ పార్టీ యువజన నాయకులు కొంగరి లింగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. బుధవారం అనంతరం గ్రామపంచాయతీ పారిశుద్ధ కార్మికులకు. మేస్త్రి సంఘం యూనియన్ కు .ఆటో యూనియన్ కార్మికులకు శాలువతో మిఠాయి తినిపించి మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు మరియు బి యన్ రెడ్డి టెస్ట్ చైర్మన్ బిల్లా కంటి శేఖర్ రెడ్డి సన్మానించారు. వెట్టి చాకిరి వ్యవస్థ నిర్మూలించాలని కార్మిక లోకం కదలి రావాలని అన్నారు. ప్రతి కార్మికునికి ఎనిమిది గంటల పని దినాన్ని కల్పించాలన్నారు. కార్మికులకు కనీస వేతనం కార్మికులకు వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. కార్మికులకు ఏ ఆపద వచ్చిన అండగా ఉంటాం అని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి మల్లారెడ్డి. కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ఎర్ర శ్రీశైలం. మూడెడ్ల వెంకటరెడ్డి. కొంగల జోగిరెడ్డి. మాజీ ఎంపిటిసి కొంగర యాదగిరి. మాజీ ఉప సర్పంచ్ నెరే భాష. యాదగిరి. పంది సుధాకర్. పెరుమండ్ల రమేష్. బర్ల మల్లేష్. వెంకటరమణ. బాబర్. షాహిద్. ప్రశాంత్. జాంగిర్. కుమార్. శ్రీకాంత్. సామ మధు తదితరులు పాల్గొన్నారు.



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు షాపూర్ టింకురెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బుధవారం ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు.

# కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

**- రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి - ఇంటింటికి ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు**



కందుకూరు,మేజర్ న్యూస్ ( మే 01): రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేవేళ్ళ నియోజకవర్గం కాంగ్రె స్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డిని బారీ మెజార్టీతో గెలిపించాలని రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు ఏనుగు జంగారెడ్డి అన్నారు. బుధవారం మండల పరిధిలోని మీర్‌ఖాన్‌పేట్, ఆకులమైలారం గ్రామాలలో కాంగ్రెస్ నాయకులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా జంగారెడ్డి మాట్లాడుతూ... రాష్ట్రం, దేశంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. కాంగ్రెస్‌తోనే సబ్బండ వర్గాలకు న్యాయం జరుగుతుందని అన్నారు. రానున్న ఎన్నికల్లో కార్యకర్తలు, నాయకులు కలిసికట్టుగా పనిచేసి రంజిత్‌రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సరికొండ పాండు, సరికొండ జగన్, రామ్‌రెడ్డి, కొలను విజ్ఞేశ్వర్‌రెడ్డి, నీలం వెంకటేష్, నాగిళ్ళ రవి, వినోద్ చారీ,జగదీష్, సుధాకర్‌రెడ్డి, మదన్‌పాల్‌రెడ్డి, నర్సింహ, వెంకటయ్య, సాయిలు, సురేందర్, జంగయ్య, శ్రీశైలం, రాజు, పాండు, రజనికాంత్, తదితరులు పాల్గొన్నారు.

★★రంజిత్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా మండల పార్టీ మాజీ అధ్యక్షుడు సబావత్ కృష్ణ నాయక్ ఆద్వర్యంలో చిప్పలపల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి కార్యకర్తల బలం అని, సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు కార్యకర్తలు సైనికులు పని చేసి రంజిత్‌రెడ్డి గెలిపించాలని పిలుపునిచ్చారు.ప్రచారంలో భాగంగా నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు బోర్‌మోటర్ బయటకు తీసి బాగు





చేయించడానికి పంపించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని సమస్యలకు తీరుతాయని అన్నారు. కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ కప్పాటి పాండురంగారెడ్డి, సిద్దేశ్వర్ గౌడ్, పాండురంగారెడ్డి, జంగయ్య అంజయ్య, శేఖర్‌రెడ్డి, ఒర్సు వెంకటేష్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

★★ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు విస్లావత్ శ్రీనునాయక్ ఆధ్వర్యంలో సార్లరావుల పల్లి గ్రామ పంచాయతీ పోతుబండ తండ, పోచమ్మగడ్డతండా, సార్లరావులపల్లి గ్రామాలలో చేవేళ్ళ పార్లమెంట్ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో ప్రచార కమిటీ సభ్యులు సరికొండ మల్లేష్, ఎండి అఫ్జల్ బేగ్, గంగుల ప్రభాకర్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, ఇంద్రకంటి రాకేష్ గౌడ్, నర్సింహ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీధి వ్యాపారులను ఆదుకుంది మోడీనే

**భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్**



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01):కరోనా కష్టకాలంలో చిరు వ్యాపారులు స్ట్రీట్ వెండర్స్ కు పదివేల రూపాయలు ఇచ్చి ఆదుకుంది మోడీ ప్రభుత్వమేనని మహేశ్వరం నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ గుర్తు చేశారు . బుధవారం నాడు బడంగ్పేట్ కార్పొరేషన్ లో చేవెళ్ల పార్లమెంటు ఎంపీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి కి మద్దతుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. భారతీయ జనతా పార్టీ నేతలు ఈ సందర్భంగా బిజెపి నాయకులు కార్యకర్తలతో ఛాయ పే చర్చ నిర్వహించారు. కొండా విశ్వేశ్వర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ఈ పది రోజులు కష్టపడాలని కార్యకర్తలకు సూచించారు. ఓటర్లు ప్రజలలో ప్రధాని నరేంద్ర మోడీపై పూర్తి విశ్వాసం ఉన్నందున కాంగ్రెస్ భారత రాష్ట్ర సమితి ఈ ఎన్నికల్లో నామరూపాలు లేకుండా పోతుందని జోస్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి బిజెవైఎం రాష్ట్ర జిల్లా నాయకులు గుర్రం మల్లారెడ్డి, నడికుడి యాదగిరి, రాజు అనిత, ప్రభాకర్, రాళ్ల గూడెం రామకృష్ణారెడ్డి, చిత్రం శ్రీను, కుంటి భాస్కర్, రాహుల్, లోకం, రేసు నరసింహారెడ్డి, జంగారెడ్డి, సామా సుధాకర్ రెడ్డి, కొండల్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, సైదులు, మహేందర్, లక్ష్మణ్, మల్లేష్, తిరుమలేష్, పవన్, కిరణ్, పవన్ సీనియర్ నాయకులు స్థానికులు తదితరులుపాల్గొన్నారు.

## పదవ తరగతి ఫలితాలలో లార్డ్స్ పాఠశాల విజయదుందుభి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01):మంగళవారం నాడు ప్రకటించిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో లార్డ్స్ గ్రూప్ ఆఫ్ స్కూల్స్ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి విజయకేతనం ఎగరవేశారని లార్డ్స్ గ్రూప్ ఆఫ్ యజమాన్యం పేర్కొన్నారు. అనంతరం లార్డ్స్ గ్రూప్ ఆఫ్ యాజమాన్యం సిద్దాల బీరప్ప మాట్లాడుతూ....మొత్తం 138 మంది విద్యార్థులు ఏ వన్ గ్రేడ్ సాధించి లార్డ్స్ ప్రభంజనాన్ని మరోసారి నిరూపించారన్నారు. లార్డ్స్ పాఠశాల చైర్మన్ సిద్ధాల బీరప్ప ఆదేశానుసారంగా వైస్ చైర్మన్ బైర్లు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రతి సంవత్సరం 10వ తరగతి ఫలితాలలో అత్యుత్తమ ఫలితాలు సాధించడం లో లార్డ్స్ స్కూలు ది అందెవేసిన చెయ్యి అని ఈ సంవత్సర ఫలితాలలో అది మరోసారి రుజువైందని అన్నారు. పరీక్షలను విజయకేతనం ఎగరవేసిన విద్యార్థులను లార్డ్స్ యాజమాన్యం అభినందించి, పాఠశాల ప్రాంగణమంతా విజయ కేరింతలతో హర్షద్వానాలతో మార్మోగిందినీ అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అందుబాటులో ఉండే నాయకుని గెలిపించాలి

**-రంజిత్‌రెడ్డిని గెలిపిస్తే చేవెళ్ల ప్రాంతం అభివృద్ధి -కాంగ్రెస్ నాయకులు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 01) ః పేదలకు నిత్యం అందుబాటులో ఉండే రంజిత్‌రెడ్డిని గెలిపించుకోవాలని స్టార్ క్యాంపెయిన్ జాయింట్ కన్వీనర్ సున్నపు వసంతం, టీపీసీసీ ఉపాధ్యక్షులు జనార్దన్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బండారి ఆగిరెడ్డి, చేవెళ్ల, ముడిమ్యాల సహకార సంఘం చైర్మెన్లు దేవర వెంకట్‌రెడ్డి, గోనె ప్రతాప్‌రెడ్డి, టీపీసీసీ సంయుక్త కార్యదర్శి బి.శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండల పరిధిలోని రామన్నగూడ, సింగప్పగూడ, మల్లారెడ్డిగూడ, ఎర్రోనికోటాల గ్రామాల్లో బుధవారం రంజిత్‌రెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించి హస్తం గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గడ్డం రంజిత్‌రెడ్డి విజయానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని దేశంలో గత పదేళ్ల పాలనలో మోడీ ప్రభుత్వం చేసిందేమిలేదని, రైతులకు నల్ల చట్టాలు తెచ్చి నట్టేటా ముంచిందన్నారు. బీజేపీ దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని చూస్తుందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే దేశం మరింత అభివృద్ధి చెందుతుందన్నారు. ఆగస్టు 15లోపు రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీ చేస్తుందన్నారు. రాష్ట్రంలో బీఆర్ఎస్‌ను ఎలా గద్దె దించారో... దేశంలో కూడా బీజేపీని గద్దె దించాలన్నారు. చేవెళ్ల పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న గడ్డం రంజిత్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు బల్వంత్‌రెడ్డి, మండల మహిళా అధ్యక్షులు దేవర సమతారెడ్డి, ప్రధాన కార్యదర్శి గోనె సరిత, చేవెళ్ల మాజీ సర్పంచ్ బండారి శైలజాఆగిరెడ్డి, ఓబీసీసెల్ అధ్యక్షులు సూర్యపేట్ శ్రీనివాస్‌గౌడ్, మండల యూత్ అధ్యక్షులు మద్దెల శ్రీనివాస్, మాజీ సర్పంచులు ఎండీ జహంగీర్, పడాల ప్రభాకర్, భీమయ్య, రాంచెంద్రయ్యగౌడ్, ఎంపీటీసీ రవీందర్‌రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ టేకులపల్లి శ్రీనివాస్, గంగి యాదయ్య, నాయకులు పాండుయాదవ్, నరేందర్, గజ్జెల యాదయ్య తదితరులు ఉన్నారు.

# మరో ప్రపంచ స్వాప్నికుడు శ్రీ శ్రీ

వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃతెలుగు సాహిత్యంలో మహా ప్రస్థానం శ్రీశ్రీ ని శిఖరాగ్ర కవిగా నిలిపింది అని తెలంగాణ టూరిజం శాఖ పూర్వ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్‌గుప్తా అన్నారు. బుదవారం కో ఆపరేటివ్ బ్యాంక్ కాలనీలోని ప్రముక సాంస్కృతిక సంస్థ ఆకృతి ఆధ్వర్యంలో మహాకవి శ్రీ శ్రీ 115వ జయంతి సభను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న శ్రీనివాస్‌గుప్తా మాట్లాడుతూ భావ కవిగా, విప్లవ కవిగా తన ప్రస్థానాన్ని ప్రారంభించిన శ్రీశ్రీ సంప్రదాయ కవిత్వానికి భిన్నంగా వాడుక బాషలోని పదాలతో గొప్ప భావాలను పలికించారన్నారు. సినీ కవిగా ఎన్నో ఆణి ముత్యాల లాంటి పాటలను అం దించారు అంటు ఆయన రాసిన కలకానిది విలువైనది, తెలుగు వీర లేవరా లాంటి గీతాలు చిరస్మరణీయాలు అంటూ ప్రస్తుతించారు. ఆయన మరోప్రపంచ స్వాప్నికుడు, సమ సమాజ ప్రేమికుడు అంటూ ప్రశంసించారు. గౌరవ అతిధిగా పాల్గొన్న ప్రముఖ సినీ కవి, దర్శకుడు డా. వడ్డేపల్లి కృష్ణ మాట్లాడుతూ శ్రీశ్రీ జీవిత పరిచయం చేస్తు ఆయన రాసిన కావ్యాలను, కమనీయ సినీ గీతాలను విశ్లేషించి ప్రస్తావించారు. అరవై అయిదు ఏళ్ల క్రితం ఆయన రాసిన పాడవోయి భారతీయుడా పాటలోని అవినీతి బంధు ప్రితీ, చీకటి బజారు, అలుముకున్న ఈ దేశ ఎటు దిగజారు, పాట ఇప్పటి పరిస్తితుల్లో కూడా అన్వయం కావడం ఆయన దూరదృష్టికి అద్దం పడుతుందంటు కీర్తించారు. ఆకృతి సుధాకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రంగారెడ్డి అధ్యక్షులు చేపూరిశంకర్‌తో పాటు పలువురు సాహిత్యాభమానులు పాల్గొన్నాం



గండిపేట్, మేజర్‌న్యూస్ (మే 01) : నార్సింగి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మైలారం ప్రదీప్‌కుమార్ జన్మదిన వేడుకలను గండిపేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ఎస్సీ సెల్ నాయకులు దుడ్డు కిరణ్, సీనియర్ నాయకులు వినోద్ కుమార్, కొల్లూరు కిరణ్, కౌన్సిలర్ శివారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాసానిని గెలిపించి కేసీఆర్‌కు బహుమతిగా ఇవ్వాలి : చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య

### -కమ్మెట, గొల్లగూడ గ్రామాల్లో కారుజోరు





చేవెళ్ల, మేజర్‌న్యూస్(మే 01) : బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి కేసీఆర్‌కు చేవెళ్ల పార్లమెంట్ సీటును బహుమతిగా ఇవ్వాలని చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య అన్నారు. కాసాని గెలుపుపై బుధవారం చేవెళ్ల బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో పార్టీ కార్యకర్తలకు దిశనిర్ధేశం చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ...బీఆర్‌ఎస్ కార్యకర్తలు సమిష్టిగా కృషి చేసి కాసాని జ్ఞానేశ్వర్‌ను గెలిపించాలన్నారు. కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం సాధించామని, గత పదేళ్ల పాలనలో 24 గంటల కరెంట్, రైతుబంధు, రైతుబీమా, కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ లాంటి గొప్ప పథకాలు అమలు చేసి పేదల కడుపు నింపారన్నారు. ప్రధాని మోడీ తెలంగాణకు ఏం చేశారని, బీజేపీకి ఎందుకు ఓటు వేయాలని ప్రశ్నించారు. గ్యాస్, పెట్రోల్, డిజీల్ ధరలు పెంచినందుకు బీజేపీకి ఓటు వేయాలా...బీజేపీకి ఓటు వేస్తే ప్రజలు మరోసారి మోసపోతరన్నారు. బీజేపీ, కాంగ్రెస్ మోసపురిత హామీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు.

ఎన్నికల ప్రచారం..

బీఆర్‌ఎస్ పార్టీ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ తరపున బీఆర్‌ఎస్ మండల నాయకులు బుధవారం మండల పరిధిలోని కమ్మెట, గొల్లగూడ గ్రామాల్లో ప్రచారం నిర్వహించి కారు గుర్తు ఓటు వేయాలని అభ్యర్థించారు. మండల పార్టీ అధ్యక్షుడు పెదోళ్ల ప్రభాకర్, మాజీ ఎంపీపీ మంగలి బాల్‌రాజు మాట్లాడుతూ.... పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు బుద్ధి చెప్పాలన్నారు. బీసీల అభివృద్ధికి నిరంతరం పాటుపడే కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్‌ను గెలిపించుకోవాలన్నారు.

## కార్మికుల శ్రమ వలన వచ్చే అదనపు విలువ పంపిణీ జరగాల్సిందే : సిపిఎం జిల్లా కార్యదర్శి కడిగాళ్ళ భాస్కర్







తుర్కయంజాలు, మేజర్ న్యూస్ ( మే 01) : ప్రపంచ కార్మిక దినోత్సవం మేడే ను పురస్కరించుకొని బుధవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధిలోని కోహెడ, తొర్రూరు, మునగనూర్, బ్రాహ్మణపల్లి, ఇంజాపూర్, కమ్మగూడ, రాగన్నగూడ, తుర్కయాంజాల్ గ్రామాల్లో సీఐటీయూ ఆధ్వర్యంలో వివిధ రంగాలు మరియు పరిశ్రమల కార్మికులు పెద్ద ఎత్తున జెండాలు ఎగరవేసి మేడే కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తుర్కయాంజాల్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం నుండి రొక్కం సత్తిరెడ్డి కళ్యాణ మండపం వరకు కార్మికులు ఉద్యోగులతో భారీ ప్రదర్శన నిర్వహించి జెండావిష్కరణ చేశారు. అనంతరం సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు డి.కిషన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి సీపీఎం రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కాడిగాళ్ళ భాస్కర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా భాస్కర్ మాట్లాడుతూ కార్మికులు తమ రక్తం దార పోసి శ్రమిస్తే వచ్చే అదనపు లాభం ద్వారానే పెట్టుబడుదారులు సంపద పోగేస్తున్నారని కార్మికుల ద్వారా వచ్చే అదనపు విలువ సంపద కార్మికులకు పంపిణీ జరగాల్సిందేనని అన్నారు కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని రద్దుచేసి కేంద్ర ప్రభుత్వం 12 గంటల పని దినం తీసుకురావడం అంటే శ్రామికుల శ్రమను దోపిడి చేయడమేనని, పెట్టుబడుదారుల కొమ్ముగాయడమేనని అన్నారు. కేంద్ర ప్రభుత్వం కార్మిక కర్షకుల జీవితాలతో చలగాటమాడుతుందని అన్నారు. మే దినోత్సవ సందర్భంగా ప్రభుత్వం కార్మికులకు వ్యతిరేకంగా ఉందనడానికి నిదర్శనం మేడే రోజు కూడా ఉపాధి హామీ పనులతో పాటు వివిధ ప్రభుత్వ శాఖల్లో కార్మికులతో పని చేయించడం అన్యాయమన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో మత ఉన్మాద బిజెపినీ ఓడించాలనీ నిరంతరం కార్మికుల పక్షాన పోరాడుతున్న ఎర్రజెండా సిపిఎం అభ్యర్థి ఎండి జహంగీర్ సుత్తి కొడవలి నక్షత్రం గుర్తుకు అత్యధిక ఓట్లు వేసి గెలిపించాలని చట్ట సభల్లోకి కమ్యూనిస్టులను పంపితేనే కార్మికులకు న్యాయం జరుగుతుందని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ సీఐటీయూ నాయకులు ఎం.సత్యనారాయణ, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి ప్రకాష్ కరత్, అడ్వకేట్ కె. అరుణ్ కుమార్,నాయకులు భాస్కర్, శంకర్, వెంకట కృష్ణ, శంకరయ్య, మాల్యాద్రి ,కృష్ణ, రవి, మధు, శారద, బీరప్ప, బాల్ రాజ్, ఆశీర్వాదం, మాధవ రెడ్డి, జాఫర్, మెతరి దాసు, నవీన్, మహేష్, యాదగిరి, గోపాల్ , శ్రీను, రవి, లక్ష్మి, జంగమ్మ, పుష్పమ్మ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎంపీగా విశ్వేశ్వర్ రెడ్డి విజయం ఖాయం

### నరేంద్ర మోడీ చేసిన పథకాలే బిజెపి పార్టీ నీ గెలిపిస్తాయి : జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి



శంకర్పల్లి మేజర్ న్యూస్( మే 1) ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలే బిజెపి గెలుపుకు దోహదపడతాయని రంగారెడ్డి జిల్లా బిజెపి అధికార ప్రతినిధి తొండ రవి అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ చేవెళ్ల ఎంపీగా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. దేశమంతా ప్రజలందరూ నరేంద్ర మోడీ వైపే ఉన్నారని, తిరిగి కేంద్రంలో బిజెపి పార్టీ అధికారంలోకి వస్తుందని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి రంజిత్ రెడ్డి ఇతర పార్టీల నాయకులను కాంగ్రెస్ పార్టీలోకి కలుపుకోవడం హీనమైన చర్య అని అన్నారు. కొంతమంది నాయకులు కాంగ్రెస్ పార్టీలో కలిస్తే ప్రజలు మాత్రం బిజెపి వైపు ఉన్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి వంద రోజులు అయిన అభివృద్ధి మాత్రం శూన్యమని, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు హామీలకే పరిమితమయ్యారని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి శూన్యమని, ప్రజలు కాంగ్రెస్ పార్టీని ఓడించడానికి సిద్ధంగా ఉన్నారని తెలిపారు. ప్రధానమంత్రిని విమర్శిస్తున్న ప్రతి ఒక్కరూ ముందుగా తమను తాము ఆత్మ విమర్శన చేసుకోవాలని ఆయన తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో చేరే వారందరూ అక్రమ ఆస్తులు కాపాడుకోవడానికి అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. గతంలో టిఆర్ఎస్ పార్టీ ఇతర పార్టీల నుండి నాయకులను తన పార్టీలోకి చేర్చుకొని అధోగతి పాలైందని, రాబోయే కాలంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి కూడా అలానే అవుతుందని ఆయన జోష్యం తెలిపారు. బిజెపి పార్టీ అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి ప్రజల కోసమే పనిచేసే నాయకుడని, నిరంతరం ప్రజలలో ఉండి ప్రజలకు సేవ చేసే నాయకుడని ఆయన అన్నారు. విశ్వేశ్వర్ రెడ్డి పై కొందరు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, విశ్వేశ్వర్ రెడ్డి గురించి ప్రజలందరికీ అన్ని తెలుసు అని ఆయన అన్నారు. ఎన్నికల సమయంలో ప్రజల్లోకి వచ్చే నాయకుడు రంజిత్ రెడ్డి అయితే, అధికారం ఉన్న లేకున్నా ప్రజలలో తిరిగే ఏకైక నాయకుడు విశ్వేశ్వర్ రెడ్డి అని ఆయన తెలిపారు. చేవెళ్ల ప్రజలందరూ బిజెపి అభ్యర్థి విశ్వేశ్వర్ రెడ్డి నీ ఆశీర్వదించాలని ఆయన అన్నారు.

## ఈ నెల 3న ఆమనగల్లు ఎక్సైజ్ కార్యాలయంలో వాహనాల వేలం



మాడ్గుల, మేజర్‌న్యూస్ (మే 01): ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ఆవరణలో ఈనెల 3న వాహనాల వేలం కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆమనగల్లు ఎక్సైజ్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ బద్యానాధ్ చౌహాన్ తెలిపారు. ఎక్సైజ్‌శాఖ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 11గంటలకు చేపట్టే ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సర్కిల్ పరిధిలోని మాడ్గుల, ఆమనగల్లు, తలకొండపల్లి, కడ్తాల్ మండలాల్లో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నాటుసారా, కల్తీ కల్లు, బెల్లం, స్పటిక తదితరాలను రవాణా చేస్తూ పట్టుబడ్డ వాహనాలను ఈ వేలం పాట ద్వారా విక్రయించడం జరుగుతుందని ఆయన వెల్లడించారు. ఈమేరకు బుధవారం ఎక్సైజ్ సి.ఐ బద్యానాధ్ చౌహాన్ మేజర్‌న్యూస్‌తో మాట్లాడుతూ ఈనెల 3న నిర్వహించనున్న వాహనాల వేలం గురించి తెలిపారు.

# ఘనంగా మేడే వేడుకలు





అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (మే 01) : పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ పరిధి కుంట్లూర్ రావినారాయణ రెడ్డి నగర్ కాలనీలో 138వ మేడే దినోత్సవాన్ని ఏఐటియూసీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిపిఐ రాష్ట్ర కమిటి సభ్యుడు, అబ్దుల్లాపూర్‌మెట్ సిపిఐ మండల కార్యదర్శి ముత్యాల యాదిరెడ్డి ముఖ్య అతిదిగా హాజరై ఏఐటియూసీ జెండాను ఆవిష్కరించారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ పని గంటల భారం తగ్గించేందుకు చికాగో నగరంలో చెలరేగిన కార్మిక పోరాటమే ఈ మేడే అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత కార్మికులు జరుపుకునే కార్మిక దినోత్సవం అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్నాయన్నారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం కార్మిక చట్టాలకు తూట్లు పొడుస్తూ నల్లాచట్టాలను ప్రోత్సహిస్తుందని మండిపడ్డారు. దేశంలో పూర్తిగా ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి ప్రైవేటు రంగాన్ని తీసుకువచ్చేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు చేస్తుందని ఆరోపించారు. బడా పెట్టుబడిదారులకు పెద్దపీట వేస్తూ కార్మిక రంగాన్ని నాశనం చేస్తుందన్నారు. కార్మికుల ఐక్య మత్యంతోనే ప్రజా, కార్మిక వ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న కేంద్ర ప్రభుత్వం మెడలో వంచవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పబ్బతి లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్ హరిసింగ్ నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఓట్లు అభ్యర్థించిన భారతీయ జనతా పార్టీ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్( మే 01): కమలం పువ్వు గుర్తుపైన ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు తిరిగి ఓట్లు అభ్యర్థించడం జరిగిందని కోలన్ శంకర్ రెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాలాపూర్ గ్రామంలో చేవెళ్ల పార్లమెంట్ బిజెపి అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి బిజెపి గుర్తు కమలం పువ్వు పై ఓటు వేసి గెలిపించాలని గడపగడపకు తిరిగి ఓట్లను అభ్యర్థించారు. బాలాపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు మాజీ సింగిల్ విండో చైర్మన్ కొలన శంకర్ రెడ్డి బాలాపూర్ 17వ వార్డు లో ఓట్లను అర్థించారు. 342 బూత్ అధ్యక్షులు ఎం ప్రభాకర్ రెడ్డి, 349వ బూత్ అధ్యక్షుడు పెద్దింటీ సుధాకర్, ఉపాధ్యక్షులు సంబె రవికుమార్, ముద్దం లక్ష్మారెడ్డి, ఎం మధుసూదన్ రెడ్డి, సీనియర్ నాయకులు రంగారెడ్డి జిల్లా కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యులు జూరాల వెంకటేష్, అర్జున్ గౌడ్, శ్రీశైలం, జై నరేష్, బంగారు బాలకృష్ణ, సత్యం కార్యకర్తలు, కాలనీవాసులు కార్యకర్తలు ఈ ప్రచారంలో పాల్గొన్నారు.